TG/TEL/25/A3731

# నిజం

దృష్టి తెలుగు న్యూస్

WANTED

రిపోర్టర్లు కావలెను

నిజం దృష్టి తెలుగు న్యూస్

దినపత్రికలో పనిచేయుటకు తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం లోని అన్ని జిల్లా కేంద్రాలకు రిపోర్టర్లు కావలెను

ఆయా జిల్లాల్లోని రాజకీయాలు, ఇతర అంశాలపై లోతైన విశ్లేషణలు రాయగల సామర్థ్యం ఉండాలి, అనుభవం గల వారికి ప్రాధాన్యత ఇవ్వబడును.

సెల్: 9247842354

హైదరాబాద్ | ఎడిటర్: వరుదు సుజాత | సంపుటి:-1 | సంచిక:-81 | పేజీలు:-4 | శుక్రవారం 27 - 02 - 2026 | వెల: 2-00

SIMULTANEOUSLY PRINTED AT ADHILABAD I HYDERABAD |NALGONDA | KHAMMAM | KARIMNAGAR | KURNOOL | MAHABOOBNAGAR | WARANGAL | MANGALAGIRI | NELLORE | NIZAMABAD | ANANTAPUR | GUNTUR| KADAPA | ONGOLE | RAJAHMUNDRY | SRIKAKULAM | TADEPALLI GUDEM | TIRUPATHI | VIJAYAWADA | VISAKHAPATNAM

## చెత్త పాలకుల చేతుల్లో అణ్వాయుధాలా?

పశ్చిమాసియాలో యుద్ధ మేఘాలు కమ్ముకుంటున్న వేళ.. అమెరికా-ఇరాన్ మధ్య మాటల యుద్ధం ముదిరింది.

ఒకవైపు యుద్ధనౌకలను మోహరిస్తూ టెహ్రాన్‌పై ఒత్తిడి పెంచుతున్న అగ్రరాజ్యం..మరోవైపు దౌత్యపరమైన హెచ్చరికలతో ఇరాన్ పాలకుల గుండెల్లో రైళ్లు పరిగెత్తిస్తోంది.



పశ్చిమాసియాలో యుద్ధ మేఘాలు కమ్ముకుంటున్న వేళ.. అమెరికా-ఇరాన్ మధ్య మాటల యుద్ధం ముదిరింది. ఒకవైపు యుద్ధనౌకలను మోహరిస్తూ టెహ్రాన్‌పై మిగతా 2లో

## భారత కేంద్ర బడ్జెట్ పై అసంతృప్తి వ్యక్తం చేసిన ఇరాన్

భారత వ్యూహాత్మక ప్రయోజనాలకు అత్యంత కీలకమైన ఇరాన్‌లోని చాబహార్ ఓడరేవు ప్రాజెక్టు భవిష్యత్తుపై సందేహాలు మొదలయ్యాయి.



భారత వ్యూహాత్మక ప్రయోజనాలకు అత్యంత కీలకమైన ఇరాన్‌లోని చాబహార్ ఓడరేవు ప్రాజెక్టు భవిష్యత్తుపై సందేహాలు మొదలయ్యాయి. కేంద్ర బడ్జెట్ 2026-27లో ఈ ప్రాజెక్టుకు నిధుల కేటాయింపును సున్నాకు తగ్గించడంపై మిగతా 2లో

### దేశ యువత, ప్రజలకు దేశ యువత, ప్రజలకు

## రాహుల్‌గాంధీ క్షమాపణ చెప్పాలి

కేంద్రం పై తప్పుడు ప్రచారం.. కాంగ్రెస్ నాయకుల పై రామచందర్ రావు ఆగ్రహం

రాహుల్ గాంధీ ఆత్మపరిశీలన చేసుకో.. రామచందర్ రావు స్ట్రాంగ్ కౌంటర్

జీవితాలను నాశనం చేయొద్దు..

మూసీ ప్రాజెక్టు కోసం ఇళ్లను కూల్చివేయాలని చూస్తే బిజెపి అడ్డుగోడగా నిలుస్తుందని ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్ రావు స్పష్టం చేశారు.

మూసీ ప్రాజెక్టు ప్రభావిత ప్రాంతాల్లో ఆయన ఆ పార్టీ ఎమ్మెల్సీలు, అంజిరెడ్డి కొమురయ్య, మాజీ మేయర్ బండ కార్తీక రెడ్డి, ఇతర నాయకులతో కలిసి పర్యటించి ప్రజలతో నేరుగా మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.



మూసీ ప్రాజెక్టు ప్రభావిత ప్రాంతాల్లో ఆయన ఆ పార్టీ ఎమ్మెల్సీలు, అంజిరెడ్డి కొమురయ్య, మాజీ మేయర్ బండ కార్తీక రెడ్డి, ఇతర నాయకులతో కలిసి పర్యటించి ప్రజలతో నేరుగా మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. మిగతా 2లో

## ఆ ప్రాజెక్టుతో ఏ రాష్ట్రానికీ నష్టం లేదు: సీఎం చంద్రబాబు

- పోలవరం-నల్లమల అనుసంధానంతో రెండు రాష్ట్రాలకూ లాభమేనన్న సీఎం చంద్రబాబు
- వచ్చే ఏడాది మే 15 నుంచే నారుమళ్లకు నీరందించేలా ప్రణాళికలు సిద్ధం
- నీళ్లు రాకుండానే వెలిగొండకు రిబ్బన్ కట్ చేసి గత పాలకులు క్రెడిట్ కొట్టేశారు
- రాష్ట్రంలోని సాగునీటి ప్రాజెక్టులపై త్వరలోనే బ్లూప్రింట్ విడుదల చేస్తామని వెల్లడి



- ప్రతి ఎకరాకు నీరందించి తెలుగు తల్లికి జలహారతి ఇవ్వడమే లక్ష్యమని స్పష్టీకరణ
- శాసనసభలో సాగునీటి రంగంపై జరిగిన చర్చలో

### చంద్రబాబు ప్రసంగం

పోలవరం-నల్లమల సాగర్ అనుసంధాన ప్రాజెక్టుతో ఏ రాష్ట్రానికీ నష్టం జరగదని, దీనిపై పొరుగు రాష్ట్రం అభ్యంతరాలు వ్యక్తం చేయాల్సిన అవసరం లేదని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. వృథాగా సముద్రంలోకి పోతున్న గోదావరి వరద జలాలను మాత్రమే ఈ ప్రాజెక్టు ద్వారా తరలిస్తామని

## బాల్క సుమన్‌కు దక్కని ఊరట



- క్యాతనపల్లి ఘటనలో జైలులో ఉన్న బాల్క సుమన్
- పెండింగ్ లో ఉన్న కస్టడీ పిటిషన్
- ఈరోజు కస్టడీ పిటిషన్‌పై నిర్ణయం తీసుకోనున్న కోర్టు
- చెన్నూరు మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ నేత బాల్క సుమన్‌కు న్యాయస్థానంలో కాస్త నిరాశ ఎదురయింది.

చెన్నూరు మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ నేత బాల్క సుమన్‌కు న్యాయస్థానంలో మిగతా 2లో

### కక్షలు కట్టడం కాదు...

## ముందు ఆస్పత్రి కట్టు రేవంత్‌రెడ్డి

కాళేశ్వరం' వెనక ఎంతో శ్రమ

గోదావరి జలాలపై అసెంబ్లీలో చర్చకు రెడీ

ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సవాల్‌కు మేం సిద్ధం: హరీశ్‌రావు

'గోదావరి జలాలపై అసెంబ్లీలో మాట్లాడదామని సీఎం అంటున్నారు. ఈ సవాల్‌ను మేం స్వీకరిస్తున్నాం.



'గోదావరి జలాలపై అసెంబ్లీలో మాట్లాడదామని సీఎం అంటున్నారు. ఈ సవాల్‌ను మేం స్వీకరిస్తున్నాం. మైక్ కట్ చేయకుండా, కెమెరా తిప్పకుండా చర్చకు పెట్టు. ఎన్ని రోజులైనా, ఏ ప్రాజెక్టు మీదనైనా చర్చించడానికి మేము సిద్ధంగా ఉన్నాం. ప్రజలే న్యాయ నిర్ణేతలు. మిగతా 2లో

### ప్రధాని మోదీకి ఇజ్రాయెల్ అత్యున్నత పురస్కారం

## 'స్పీకర్ ఆఫ్ ద కెనెసెట్ మెడల్' దక్కింది.


**ఇజ్రాయెల్‌తో భారత్ పలు కీలక ఒప్పందాలు**

'ఇజ్రాయెల్ బాధను భారత్ అనుభవిస్తోంది'

ఇజ్రాయెల్: హోలోకాస్ట్ మృతులకు ప్రధాని మోదీ నివాళులు

పలు ఒప్పందాలపై నరేంద్ర మోదీ-నెతన్యాహు సంతకాలు చేసుకున్నారు.

ఇజ్రాయెల్ ప్రధానితో నరేంద్ర మోదీ కీలక సమావేశం నిర్వహించారు.



ఇజ్రాయెల్‌తో భారత్ పలు కీలక ఒప్పందాలు చేసుకుంది. పలు ఒప్పందాలపై నరేంద్ర మోదీ-నెతన్యాహు సంతకాలు చేసుకున్నారు. ఇజ్రాయెల్ ప్రధానితో నరేంద్ర మోదీ కీలక సమావేశం నిర్వహించారు. భారత్‌లో పర్యటించాలని నెతన్యాహును ప్రధాని మోదీ ఆహ్వానించారు. మిగతా 2లో

### మోదీ ఇజ్రాయెల్ పర్యటన ముగిసిన వెంటనే...

## ఇరాన్ పై అమెరికా దాడి చేస్తుంది



- రెండు రోజుల ఇజ్రాయెల్ పర్యటనలో ఉన్న మోదీ
- మోదీ ఇజ్రాయెల్ పర్యటనపై ఒవైసీ విమర్శలు
- మోదీ పర్యటన అనంతరం అంతర్జాతీయంగా పెను మార్పులు సంభవిస్తాయని వ్యాఖ్య

భారత విదేశాంగ విధాన చరిత్రలో సరికొత్త అధ్యాయం లిఖించబడింది. మిగతా 2లో

## ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను పూర్తి చేయాలి



- జిల్లాలో ఇందిరమ్మ ఇళ్లను పూర్తి చేసి లబ్ధిదారులకు అందించే విధంగా సిద్ధం చేయాలని, వివిధ శాఖల లో నిలిచిపోయిన అభివృద్ధి పనులను త్వరగా పూర్తి చేయాలని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ (సీతక్క ) అన్నారు.
- ఎస్.ఎస్ తాడ్వాయి మండలం మేడారంలో సమ్మక్క సారలమ్మ వన దేవతలను మంత్రి సీతక్క తో పాటు కలెక్టర్ దివాకర టి. ఎస్., ఎస్పీ సుధీర్ రామ్ నాథ్ కేకన్ లతో కలిసి దర్శించుకున్నారు మిగతా 2లో

కుమ్మెర ఘటన మాటలకందని విషాదం

ఈ కేసులో హంతకులను కాపాడటం సిగ్గుచేటు

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఫైర్

బాధిత కుటుంబానికి పరామర్శ

చిన్నారి కుటుంబానికి న్యాయం చేయాలని కేటీఆర్ డిమాండ్

సమాజం తలదించుకోవాల్సిన ఘటన జరిగిందన్న కేటీఆర్

నిందితులను కాపాడే ప్రయత్నం సిగ్గుమాలిన చర్య అన్న కేటీఆర్

ఖమ్మం జిల్లా వెలుగుమట్లలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పర్యటించారు.

ఈ సందర్భంగా భూదాన్ భూ బాధితులను కలిసి పరామర్శించారు.

ఇదే స్థలంలో మా ప్రభుత్వం వచ్చిన తర్వాత మీకు ఇల్లు కట్టిస్తాం.. ఇది నా బాధ్యత అని భరోసా ఇచ్చారు.

అక్రమ కూల్చివేతల గురించి శాసనసభ, శాసనమండలిలో ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తామని హామీ ఇచ్చారు.

ఇందిరమ్మ రాజ్యం అంట ఇళ్లు కూలగొట్టడమా? అని ప్రశ్నించారు.

శత్రుదేశం మీద దండయాత్రకి పోయినట్లు 4000 మంది పోలీసులతో పేదల మీద దాడి చేశారని మండిపడ్డారు.

### ఒరిజినల్ గాంధీలు ఒకప్పుడు ఉండేవారు..

## ఇప్పుడెవరూ లేరు

**తెలంగాణలో హత్యా రాజకీయాలు జరుగుతున్నాయి**

**పసిగుడ్డు ఏం పాపం చేసింది?**

**బాధిత కుటుంబంతో కలిసి మాట్లాడుతున్న కేటీఆర్**

ఖమ్మం జిల్లా వెలుగుమట్లలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పర్యటించారు. ఈ సందర్భంగా భూదాన్ భూ బాధితులను కలిసి పరామర్శించారు. అనంతరం మీడియాతో మాట్లాడారు. ఇదే స్థలంలో మా ప్రభుత్వం వచ్చిన తర్వాత మీకు ఇల్లు కట్టిస్తాం.. ఇది నా బాధ్యత అని మిగతా 2లో

**ఇదే స్థలంలో మా ప్రభుత్వం వచ్చిన తర్వాత మీకు ఇల్లు కట్టిస్తాం.. ఇది నా బాధ్యత అని భరోసా ఇచ్చారు. అక్రమ కూల్చివేతల గురించి శాసనసభ, శాసనమండలిలో ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తామని హామీ ఇచ్చారు. ఇందిరమ్మ రాజ్యం అంటే ఇళ్లు కూలగొట్టడమా? అని ప్రశ్నించారు.**



### జీహెచ్ఎంసీ ఎన్నికల్లో కాంగ్రెస్,

## ఎంఐఎంకు బుద్ధి చెబుతాం



- 6 గ్యారంటీలు, 420 హామీల అమలు తేదీ ప్రకటించాలి
- పాతబస్తీలోని భాగ్యలక్ష్మీ ఆలయంలో కేంద్ర మంత్రి, బీజేపీ ఎంపీ బండి సంజయ్ ప్రత్యేక పూజలు చేశారు.
- పాతబస్తీ హిందువులకు భాగ్యలక్ష్మీ అమ్మవారే రక్ష అని అన్నారు.

పాతబస్తీలోని భాగ్యలక్ష్మీ ఆలయంలో కేంద్ర మంత్రి, బీజేపీ ఎంపీ బండి సంజయ్ ప్రత్యేక పూజలు చేశారు. మిగతా 2లో

## చెత్త పాలకుల చేతుల్లో అణ్వాయుధాలా?

ఒత్తిడి పెంచుతున్న అగ్రరాజ్యం..మరోవైపు దౌత్యపరమైన హెచ్చరికలతో ఇరాన్ పాలకుల గుండెల్లో రైళ్లు పరిగెత్తిస్తోంది. తాజాగా అమెరికా ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ మా సైనిక చర్యలను సీరియస్‌గా తీసుకోండంటూ ఇరాన్‌కు సూచించారు.. ఈ హెచ్చరిక అంతర్జాతీయ స్థాయిలో తీవ్ర ప్రకంపనలు సృష్టిస్తోంది.ఫాక్స్ న్యూస్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో జేడీ వాన్స్ ఇరాన్ ప్రభుత్వంపై విరుచుకుపడ్డారు. 'చెత్త పాలకుల చేతుల్లో అణ్వాయుధాలు ఉండటం ప్రమాదానికి సంకేతం' అంటూ ఆయన తీవ్ర వ్యాఖ్యలు చేశారు. అమెరికా చర్యలకు పిలుపును ఇవ్వడాన్ని తమ బలహీనతగా భావించవద్దని, సైనిక వర్గకు సంబంధించి తాము చేసే హెచ్చరికలను ఇరాన్ చాలా సీరియస్‌గా తీసుకోవాలని హెచ్చరించారు. ప్రస్తుత అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ దౌత్య మార్గాల ద్వారా సమస్యను పరిష్కరించుకోవాలని కోరుకుంటున్నారని.. కానీ ఆయన వద్ద సైనిక పరమైన మరిన్ని ఎంపికలు సిద్ధంగా ఉన్నాయని వాన్స్ గుర్తు చేశారు. ఆ ఎంపికలను ప్రయోగించడానికి ట్రంప్ సుముఖంగా లేరని.. అయితే పరిస్థితి చేయి దాటితే ఏ చర్యకైనా వెనుకాడబోమని ఆయన స్పష్టం చేశారు.

జెనీవాలో మూడో రౌండ్ చర్చలు..

ఇరు దేశాల మధ్య తీవ్ర ఉద్రిక్తతలు ఉన్నప్పటికీ.. దౌత్య మార్గాలను మూసివేయకూడదని ఇరు పక్షాలు నిర్ణయించుకున్నాయి. అణు ఒప్పందానికి సంబంధించి ఇప్పటికే రెండు రౌండ్ల చర్చలు పూర్తి కాగా.. గురువారం జెనీవాలో మూడో రౌండ్ చర్చలు ప్రారంభం కానున్నాయి. ఇరాన్ విదేశాంగ మంత్రి అబ్బాస్ అరాఘ్చీ తన అధికారుల బృందంతో ఇప్పటికే జెనీవా చేరుకున్నారు. ట్రంప్ ప్రత్యేక రాయబారి స్టీవ్ విట్కాఫ్ నేతృత్వంలోని అమెరికా ప్రతినిధుల బృందంతో ఇరాన్ చర్చలు జరపనుంది.

ఒప్పందం కుదిరేనా?

టెహ్రాన్‌తో ఒక మంచి ఒప్పందం కుదుర్చుకునే అవకాశం ఇంకా ఉందని జేడీ వాన్స్ అభిప్రాయపడ్డారు. అయితే ఇరాన్ తన అణ్వాయుధ ఆకాంక్షలను పక్కన పెట్టి, అమెరికా షరతులకు అంగీకరిస్తేనే ఇది సాధ్యం అవుతుందని విశ్లేషకులు భావిస్తున్నారు. యుద్ధనౌకల నీడలో జరగబోయే ఈ చర్చలు పశ్చిమాసియా భవిష్యత్తును నిర్ణయించనున్నాయి. ఒకవేళ చర్చలు విఫలం అయితే.. పశ్చిమాసియాలో మరో భారీ యుద్ధం తప్పదనే ఆందోళనలు వ్యక్తం అవుతున్నాయి.

## భారత కేంద్ర బడ్జెట్ పై అసంతృప్తి వ్యక్తం చేసిన ఇరాన్

ఇరాన్ తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసింది.హిందూ మహాసముద్రాన్ని మధ్య ఆసియాతో అనుసంధానించే ఈ ః బంగారు ముఖద్వారంః విషయంలో భారత్ తీసుకున్న నిర్ణయం నిరాశపరిచిందని ఇరాన్ విదేశాంగ మంత్రి అబ్బాస్ అరాగ్చీ వ్యాఖ్యానించారు.గత బడ్జెట్‌లో ఈ ప్రాజెక్టు కోసం మొదట రూ.100 కోట్లు కేటాయించి, ఆ తర్వాత సవరించిన అంచనాల్లో దాన్ని రూ.400 కోట్లకు పెంచిన కేంద్రం, ఈసారి ఒక్క రూపాయి కూడా కేటాయించకపోవడం దౌత్య వర్గాల్లో చర్చనీయాంశమైంది. అయితే, ఈ ఆరోపణలపై భారత విదేశాంగ శాఖ స్పందించింది. తాము నిధులు నిలిపివేయలేదని, 10 ఏళ్ల ఒప్పందంలో భాగంగా చెల్లించాల్సిన 120 మిలియన్ డాలర్ల మొత్తాన్ని ఇప్పటికే పూర్తిగా చెల్లించేశామని స్పష్టం చేసింది. అందువల్ల ప్రస్తుతానికి కొత్తగా నిధులు కేటాయించాల్సిన అవసరం లేదని వివరించింది.

## బాల్క సుమన్‌కు దక్కని ఊరట

కాస్త నిరాశ ఎదురయింది. క్యాతనపల్లి ఘటనలో అరెస్టై జైలులో ఉన్న ఆయన దాఖలు చేసుకున్న బెయిల్ పిటిషన్‌పై మంచిర్యాల జిల్లా కోర్టులో ఈరోజు కూడా వాదనలు జరిగాయి. అయితే, పోలీసుల తరపున దాఖలైన కస్టడీ పిటిషన్ ఇంకా పెండింగ్‌లో ఉండటంతో, బెయిల్ వ్యవహారంపై తదుపరి విచారణను కోర్టు రేపటికి వాయిదా వేసింది. లంచ్ మోషన్ అనంతరం కస్టడీ పిటిషన్‌పై కోర్టు నిర్ణయం తీసుకోనుంది.బాల్క సుమన్ తరపున న్యాయవాది లలిత కోర్టులో గట్టి వాదనలు వినిపించారు. రాజకీయ కక్ష సాధింపు చర్యల్లో భాగంగానే పోలీసులు అక్రమ కేసులు బనాయించారని ఆమె ఆరోపించారు. సుమన్ అరెస్టు ప్రక్రియలో సుప్రీంకోర్టు నిర్దేశించిన మార్గదర్శకాలను పోలీసులు పూర్తిగా గాలికి వదిలేశారని అన్నారు. క్యాతనపల్లి మున్సిపాలిటీ ఎన్నికల సమయంలో ప్రభుత్వం అధికార బలంతో ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేసిందని, కావాలనే బీఆర్ఎస్ నేతలను జైలు పాలు చేసిందని ఆమె వివరించారు.మరోవైపు, కేసు దర్యాప్తులో భాగంగా నిందితుడిని విచారించాల్సిన అవసరం ఉందని, అందుకే కస్టడీకి ఇవ్వాలని పోలీసులు కోర్టును కోరారు. క్యాతనపల్లి ఉదంతంలో బాల్క సుమన్ పాత్రపై మరింత లోతైన విచారణ జరపాల్సి ఉందని వారు వాదించారు. ఈ క్రమంలో బెయిల్ పిటిషన్ పై విచారణను కోర్టు రేపటికి వాయిదా వేసింది.

## మోదీ ఇజ్రాయెల్ పర్యటన ముగిసిన వెంటనే... ఇరాన్ పై అమెరికా దాడి చేస్తుంది

రెండు రోజుల అధికారిక పర్యటనలో భాగంగా ఇజ్రాయెల్ వెళ్లిన ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, అక్కడ అరుదైన గౌరవాన్ని సొంతం చేసుకున్నారు. ఇజ్రాయెల్ పార్లమెంటును ఉద్దేశించి ప్రసంగించిన తొలి భారత ప్రధానమంత్రిగా రికార్డు సృష్టించారు. ఈ పరిణామం ఇరు దేశాల మధ్య దౌత్య సంబంధాలను మరో స్థాయికి తీసుకెళ్లిందనడంలో సందేహం లేదు. అయితే, ఈ చారిత్రాత్మక పర్యటనపై స్వదేశంలో రాజకీయ వేడి రాజుకుంది. ఎంఐఎం అధినేత అసదుద్దీన్ ఒవైసీ ప్రధాని పర్యటన తీరుపై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు.ప్రధాని మోదీ పర్యటన ముగిసిన వెంటనే అంతర్జాతీయంగా పెను మార్పులు సంభవించే అవకాశం ఉందంటూ ఒవైసీ సంచలన వ్యాఖ్యలు చేశారు. మోదీ పర్యటన ముగిసిన వెంటనే ఇరాన్ పై అమెరికా దాడి చేసే అవకాశం ఉందని అన్నారు. ముఖ్యంగా గాజాలో జరుగుతున్న మారణహోమానికి ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహు ప్రధాన కారకుడని... అటువంటి వ్యక్తిని ప్రధాని మోదీ కౌగిలించుకోవడాన్ని ఆయన తప్పుబట్టారు. ఈ పర్యటన భారతదేశానికి పాలస్తీనా పట్ల ఉన్న దశాబ్దాల మద్దతును దెబ్బతీసేలా ఉందని ఒవైసీ ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో భారత్ అనుసరించిన తటస్థ మద్దతు వైఖరిని ప్రధాని పక్కన పెడుతున్నారని ఆయన విమర్శించారు.

## జీహెచ్‌ఎంసీ ఎన్నికల్లో కాంగ్రెస్, ఎంఐఎంకు బుద్ధి చెబుతాం

దీనిలో భాగంగా బండి సంజయ్ మాట్లాడుతూ.. పాతబస్తీ హిందువులకు భాగ్యలక్ష్మీ అమ్మవారే రక్ష అని అన్నారు. ఆ దేవాలయాన్ని తాము అధికారంలోకి వచ్చాక గోల్డెన్ టెంపుల్‌గా మారుస్తామన్నారు. హిందుత్వమే తమ ఎజెండా అని బండి సంజయ్ స్పష్టం చేశారు. ఎంఐఎం కోసమే జీహెచ్‌ఎంసీ ముక్కలు చేశారని,. జీహెచ్‌ఎంసీ ఎన్నికల్లో కాంగ్రెస్, ఎంఐఎంకు బుద్ధి చెబుతామన్నారు. శాంతి భద్రతలు కాపాడాలి... కానీ బాన్సువాడలో ఎంఐఎం ఒత్తిడితో బీజేపీ కార్యకర్తలు, హిందూ వాహిని కార్యకర్తలను అరెస్టు చేశారంటూ బండి సంజయ్ మండిపడ్డారు. ఆరు గ్యారంటీలు, 420 హామీలను ఏ రోజు నుంచి అధికార కాంగ్రెస్ అమలు చేస్తుందో..వాటికి ఎంత ఖర్చవుతుందో చెప్పి అములు తేదీని ప్రకటించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కేంద్రహోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ డిమాండ్ చేశారు. 'రాష్ట్రంలో అధికారంలోకి వచ్చి రెండున్నరేళ్లు దాటినా ఇచ్చిన హామీల్లో 10 శాతం కూడా అమలు చేయనందుకు సిగ్గనిపించడం లేదా సీఎం గారూ? డూప్లికేట్ గాంధీ కుటుంబానికి రూ.వెయ్యి కోట్లు పంపాలనే శ్రద్ధే తప్ప మీకు ప్రజా సమస్యలు పట్టవా'అని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని ప్రశ్నించారు.'రాష్ట్ర మంత్రివర్గంలో డూప్లికేట్ గాంధీ కుటుంబానికి పంపాల్సిన రూ.వెయ్యి కోట్ల నిధుల సేకరణపైనే చర్చ జరుపుతున్నారా'అని ఎద్దేవా చేశారు. డూప్లికేట్ గాంధీ కుటుంబానికి మూటలు పంపి పదవులు కాపాడుకోవాలనే తాపత్రయమే తప్ప 6 గ్యారంటీల అమలుపై ఎన్నడైనా చర్చించారా అని సోమవారం ఒక ప్రకటనలో నిలదీశారు. ఆరు గ్యారంటీల అమలుకు బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్‌రావు ఆధ్వర్యంలో ఉద్యమించి హామీలను పూర్తిచేసేలా ప్రభుత్వం మెడలు వంచి తీరుతామని హెచ్చరించారు.మేనిఫెస్టోలో ఇచ్చిన 6 గ్యారంటీలు, 420 హామీల అమలు సాధ్యాసాధ్యాలపై కేబినెట్‌లో ఎందుకు చర్చించడం లేదని నిలదీశారు. 'మహిళలకు ప్రతినెలా రూ.2,500 ఇస్తామని చెప్పి రెండున్నరేళ్లు అయ్యింది. ఆ డబ్బులు ఎందుకు ఇవ్వడం లేదు? రిటైర్డ్ ఉద్యోగులకు ఇవ్వాల్సిన బెనిఫిట్స్ చెల్లించకపోవడంతో 61 మంది చనిపోయినా మీలో చలనం లేదా? ఉద్యోగ, ఉపాధ్యాయులకు 5 డీఏలు, పెండింగ్ బకాయిలు అందక ఇబ్బంది పడుతున్నా మీకు పట్టదా? ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలివ్వకపోవడంతో లక్షలాది మంది విద్యార్థులు, వేలాది యాజమాన్యాలు అల్లాడుతున్న సంగతి మర్చిపోయారా'అని ప్రశ్నించారు.

## ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను పూర్తి చేయాలి

జిల్లాలో ఇందిరమ్మ ఇళ్లను పూర్తి చేసి లబ్ధిదారులకు అందించే విధంగా సిద్ధం చేయాలని, వివిధ శాఖల లో నిలిచిపోయిన అభివృద్ధి పనులను త్వరగా పూర్తి చేయాలని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ (సీతక్క ) అన్నారు. ఎస్.ఎస్ తాడ్వాయి మండలం మేడారంలో సమ్మక్క సారలమ్మ వన దేవతలను మంత్రి సీతక్క తో పాటు కలెక్టర్ దివాకర టి. ఎస్., ఎస్పీ సుధీర్ రామ్ నాథ్ కేకన్ లతో కలిసి దర్శించుకున్నారు. అనంతరం మంత్రి వివిధ శాఖల అధికారులతో మేడారం లోని హరిత హోటల్ లో మేడారం మాస్టర్ ప్లాన్, జంపన్న వాగు అభివృద్ధి పనులు, ఇందిరమ్మ నిర్మాణం, గోదావరి పుష్కరాల నిర్వహణ, వేసవికాలంలో త్రాగునీటి సరఫరా, సెంట్రల్ లైటింగ్, ఎన్ఆర్ఈజీఎస్ పనులు, పలు అభివృద్ధి పనులపై సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ జిల్లాలో వివిధ దశలలో నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇళ్లను పూర్తి చేసి లబ్దిదారులతో గృహ ప్రవేశాలు చేయించాలని, పూర్తయిన ఇండ్లకు డబ్బులు వెంటనే చెల్లించాలని ఆదేశించారు.సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు మేడారంలో మరిన్ని శాశ్వత అభివృద్ధి పనులు చేపట్టాలని, భక్తులకు ప్రశాంతమైన దర్శనం కల్పించే విధంగా గద్దెల చుట్టూ గ్రిల్స్ ఏర్పాటు చేయాలని, ఆదివాసి పూజారులతో సమావేశాలు నిర్వహించి వారి సూచనలు, సలహాల మేరకు పటిష్టమైన మాస్టర్ ప్లాన్ సిద్ధం చేయాలని అన్నారు. జంపన్న వాగులో నిరంతరం నీరు ప్రవహించేలా జంపన్న వాగుపై చెక్ డ్యామ్ ల నిర్మాణం కోసం నిపుణులతో సర్వే నిర్వహించి ఎన్ఆర్ఈజీఎస్ ద్వారా ప్రతిపాదనలు సిద్ధం చేసి అందించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. మూడు నెలలు వేసవి కాలంలో అభివృద్ధి పనులను పూర్తి చేయాలని అధికారులకు దిశా నిర్దేశం చేశారు. ప్రభుత్వ నిధులు దుర్వినియోగం కాకుండా ప్రజల అభివృద్ధి కోసం వెచ్చించాలని, ములుగు జిల్లా కీర్తి ప్రతిష్టలను ప్రపంచ స్థాయిలో గుర్తింపు లభించే విధంగా అభివృద్ధి పరచాలని అన్నారు.

# ఆ ప్రాజెక్టుతో ఏ రాష్ట్రానికీ నష్టం లేదు: సీఎం చంద్రబాబు


ఆయన శాసనసభలో వివరించారు. గోదావరిపై ఎగువ రాష్ట్రం కాళేశ్వరం ప్రాజెక్టు కట్టినప్పుడు తాము ఎన్నడూ అభ్యంతరం చెప్పలేదని గుర్తుచేశారు. ఈ అనుసంధాన ప్రాజెక్టు వల్ల రెండు తెలుగు రాష్ట్రాలకూ మేలు జరుగుతుందని ఆయన అన్నారు. గురువారం నాడు శాసనసభలో సాగునీటి రంగంపై జరిగిన చర్చలో ముఖ్యమంత్రి ప్రసంగించారు.

### మే 15కే నారుమళ్లకు నీళ్లు

రాష్ట్రంలో నీటి భద్రతకు కూటమి ప్రభుత్వం దీర్ఘకాలిక ప్రణాళికతో ముందుకెళుతోందని చంద్రబాబు తెలిపారు. 2047 స్వర్ణాంధ్ర విజన్‌లో భాగంగా నీటి భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నామని, పరిశ్రమలు, పెట్టుబడులకు నీరే కీలకమని అన్నారు. రాష్ట్రంలోని జలాశయాల్లో ప్రస్తుతం 793 టీఎంసీల నీరు నిల్వ ఉందని, అందుకే ఈసారి పంటల సీజన్‌ను ముందుకు జరిపి, వచ్చే ఏడాది మే 15 నుంచే నారుమళ్లకు నీరందించేలా ప్రణాళిక రచించామని ప్రకటించారు. ఈ విషయంపై రైతులను చైతన్యవంతం చేయాలని ప్రజాప్రతినిధులకు ఆయన సూచించారు. ప్రతి ఎకరాకు నీరందించి తెలుగు తల్లికి జలహారతి ఇవ్వడమే తన లక్ష్యమని, దీనికోసం రాష్ట్రంలోని సాగునీటి ప్రాజెక్టుల పూర్తిపై త్వరలోనే ఒక బ్లూప్రింట్ విడుదల చేస్తామని వెల్లడించారు.

### ప్రాజెక్టులన్నీ మా హయాంలో కట్టినవే

రాష్ట్రంలో నిర్మించిన ప్రాజెక్టులన్నీ తమ హయాంలోనివేనని చంద్రబాబు స్పష్టం చేశారు. 2014-19 మధ్య సాగునీటి రంగానికి రూ.68 వేల కోట్లు ఖర్చు చేశామని గుర్తుచేశారు. ఎన్టీఆర్ హయాంలోనే రాయలసీమకు తెలుగు గంగ, గాలేరు నగరి, హంద్రీనీవా వంటి ప్రాజెక్టులు వచ్చాయని, తాము పట్టిసీమ ద్వారా కృష్ణా డెల్టాకు నీళ్లిచ్చి, శ్రీశైలంలో 100 టీఎంసీలు రాయలసీమకు తరలించామని వివరించారు. అందుకే ఆ ప్రాంతం నేడు రతనాల సీమగా మారుతోందన్నారు.



### వెలిగొండపై గత పాలకుల క్రెడిట్ చోరీ

గత ప్రభుత్వంపై చంద్రబాబు తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. వెలిగొండ ప్రాజెక్టుకు నీళ్లు రాకుండానే రిబ్బన్ కట్ చేసి క్రెడిట్ కొట్టేసే ప్రయత్నం చేశారని ఎద్దేవా చేశారు. 30 ఏళ్ల క్రితం శంకుస్థాపన చేసిన ఆ ప్రాజెక్టు మొదటి దశను ఈ ఏడాది జూలైలోనే పూర్తి చేసి నీళ్లిస్తామని హామీ ఇచ్చారు. ప్రాజెక్టు పూర్తికి మరో రూ.2500 కోట్లు అవసరమని, ఇప్పటికే ఫీడర్ కెనాల్ లైనింగ్ పనులకు రూ.456 కోట్లతో శంకుస్థాపన చేశామని తెలిపారు. అదేవిధంగా కుప్పం కాలువలో ట్యాంకర్లతో నీళ్లు పోసి ప్రచారం చేసుకున్నారని విమర్శించారు. రాష్ట్రానికి జీవనాడి అయిన పోలవరం ప్రాజెక్టును విధ్వంసం చేసి డయాఫ్రాం వాల్‌ను గోదావరిలో కలిపేశారని ఆవేదన వ్యక్తం చేశారు. ఆ ప్రాజెక్టును మళ్లీ పరుగులు పెట్టించి పుష్కరాల కంటే ముందే పూర్తి చేస్తామన్నారు.

### ప్రాజెక్టుల్లో పుష్కలంగా నీరు

ప్రస్తుతం రాష్ట్రంలోని జలాశయాలు 793 టీఎంసీల నీటితో కళకళలాడుతున్నాయని సీఎం తెలిపారు. జల సంరక్షణ చర్యల వల్ల రాష్ట్రవ్యాప్తంగా భూగర్భ జలాలు సగటున 6 మీటర్లు పెరిగాయని, దీనివల్ల రూ.91 కోట్ల విద్యుత్ ఆదా అయిందని వివరించారు. తాను చేయని తప్పుకు 53 రోజులు జైల్లో పెట్టారని, అయినా రాష్ట్రంలోని ప్రతి ఎకరాకు నీరివ్వాలన్న సంకల్పంతో పనిచేస్తున్నానని అన్నారు. నీటి భద్రతను ప్రతి ఒక్కరూ బాధ్యతగా తీసుకోవాలని, కొందరు కేవలం రాజకీయం కోసమే నీటి సమస్యలను సృష్టిస్తున్నారని విమర్శించారు. ప్రతి ఇంటికీ తాగునీరు, ప్రతి ఎకరాకు సాగునీరు, పరిశ్రమలకు నీరు అందించడమే లక్ష్యంగా ముందుకెళతామని చంద్రబాబు పునరుద్ఘాటించారు.

# ఒరిజినల్ గాంధీలు ఒకప్పుడు ఉండేవారు.. ఇప్పుడెవరూ లేరు

భరోసా ఇచ్చారు. అక్రమ కూల్చివేతల గురించి శాసనసభ, శాసనమండలిలో ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తామని హామీ ఇచ్చారు. ఇందిరమ్మ రాజ్యం అంటే ఇళ్లు కూలగొట్టడమా? అని ప్రశ్నించారు. శత్రుదేశం మీద దండయాత్రకి పోయినట్లు 4000 మంది పోలీసులతో పేదల మీద దాడి చేశారని మండిపడ్డారు. ప్రభుత్వం తప్పు చేయకపోతే ముగ్గురు మంత్రులు భట్టి విక్రమార్క, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, తుమ్మల నాగేశ్వర రావులను ఇక్కడికి రమ్మనండి అని సవాల్ చేశారు. ఏ తప్పు జరగక పోతే ఆర్డీవోను ఎందుకు ట్రాన్స్‌ఫర్ చేశారు.. ప్రభుత్వం సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. ఒకడిని బలి పశువు చేసి ప్రభుత్వం తప్పించుకునే ప్రయత్నం చేస్తోందని విమర్శించారు.60 ఎకరాలపై ముగ్గురు మంత్రుల కన్ను పడింది. నోటీసులు కూడా ఇవ్వకుండా పేదలను రోడ్డున పడేశారు. అక్రమ సంపాదన కోసం భూదాన్ భూములపై కన్నేశారు. ఖమ్మం జిల్లాలోని ముగ్గురు మంత్రులూ మాయగాళ్లే. ప్రజలు, అధికారుల మధ్య చిచ్చు పెడుతున్నారు. పట్టాలు సక్రమమే.. కాంగ్రెస్ నేతల బుద్ధే వంకర. దేశంలో ఒకప్పుడు ఒరిజినల్ గాంధీలు ఉండేవారు. ఇప్పుడు డూప్లికేట్ గాంధీలు ఉన్నారు. కచ్చితంగా ఇళ్ల కూల్చివేత పాపం ముగ్గురు మంత్రులే. పేదల ఉసురు వారికి తప్పకుండా తగులుతుంది అని కేటీఆర్ కీలక వ్యాఖ్యలు చేశారు.తెలంగాణలో హత్యా రాజకీయాలు జరుగుతున్నాయని, సమాజం తలదించుకోవాల్సిన ఘటన కుమ్మెర జాతరలో జరిగిందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆందోళన వ్యక్తం చేశారు. కుమ్మెర జాతరలో మృతి చెందిన చిన్నారి కుటుంబానికి ప్రభుత్వం న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ కుమ్మెర గ్రామస్థులు ఈరోజు ధర్నా చేపట్టారు. ఈ ధర్నాకు మద్దతు తెలిపిన కేటీఆర్ మాట్లాడుతూ, ఈనాటికీ కులం పేరు మీద దాడులు దారుణమని అన్నారు.రెండేళ్ల చిన్నారికి కులం తెలుసా, మతం తెలుసా, పసిగుడ్డు ఏం అడిగిందని పొట్టన పెట్టుకున్నారని మండిపడ్డారు. ఈ ఘటనకు కారణమైన 8 మందిని వెంటనే అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. చిన్నారి ప్రాణాలు తీసిన వారికి ఎవరూ అండగా నిలవవద్దని అన్నారు.నిందితులను కాపాడేయత్నం సిగ్గుమాలిన చర్య అన్నారు. వారు ఏ పార్టీకి చెందిన వారైనా కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. బాధిత కుటుంబానికి రూ.1 కోటి పరిహారం చెల్లించాలని కేటీఆర్ అన్నారు. ఆ కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని అన్నారు. నాగర్‌కర్నూల్ జిల్లా కుమ్మెర మల్లన్న జాతరలో జరిగిన దాడి ఘటనలో హంతకులను కాపాడే ప్రయత్నం చేయడం సిగ్గుచేటని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శించారు. కుమ్మెర జాతరలో జరిగిన ఘటన మాటలకు అందని విషాదం అని చెప్పారు. రెండు నెలల పసిగుడ్డు ఏం పాపం చేసిందని దుర్మార్గంగా ప్రవర్తించారని మండిపడ్డారు. శిశువు మరణిస్తే కూడా హత్యకేసు పెట్టకపోముడుమేంటని ప్రశ్నించారు. హంతకులను కాపాడాలనుకునే ప్రతిఒక్కరూ దోషులేనని, ఇందులో సీఎం, ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ, ఎంపీ ఎవరున్నా దోషులేనని అన్నారు. బుధవారం నాగుర్కర్నూల్ జిల్లా కేంద్రంలో బాధిత కుటుంబాన్ని పరామర్శించిన అనంతరం ఆయన మాట్లాడారు.

మానవత్వానికే మచ్చ..

కుమ్మెరలో నిరుపేద కుటుంబంపై దాడి ఘటన మానవత్వానికే మచ్చగా కేటీఆర్ అభివర్ణించారు. ఈ ఘటనను రాజుకీయం చేసేందుకు తాము రాలేదని, బాధిత కుటుంబానికి న్యాయం చేయాలని అడిగే బాధ్యత ప్రజలందరిపై ఉందని స్పష్టం చేశారు. మల్లన్న దర్శనం కావాలని అడిగినందుకు ఒక వ్యక్తిపై 20 మంది దాడిచేయడం అధికార అహంకారుమేనని చెప్పారు. విచక్షణ లేకుండా ఒకడు కాలితో తన్నితే రెండు నెలల పాప చనిపోయిందని తెలిపారు. ఈ కేసును పోలీసులు సుమోటోగా తీసుకోవాల్సింది పోయి.. ఫిర్యాదు ఇస్తే సరిగా రాసివ్వలేదని ఇబ్బంది పెట్టారని ఆగ్రహం వ్యక్తం చేశారు. పాప తల్లి న్యాయం కోసం రోడ్డెక్కే పరిస్థితి రావడం దారుణమైన విషయం అన్నారు.పసిపాపకు కులం, మతం, అధికారం గురించి ఏం తెలుసని కేటీఆర్ ప్రశ్నించారు. ఈ ఘటన గురించి తెలిశాక ఒక తండ్రిగా తల్లడిల్లిపోయానని ఆవేదన చెందారు. 8 మందిపై హత్యకేసు నమోదు చేసి జైలుకు పంపాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం స్పందించకపోతే శిక్షపడే దాకా ఉద్యమం ఆపబోమని, అసెంబ్లీలో నిలదీస్తామన్నారు. బాధిత కుటుంబానికి రూ.కోటి పరి హారం చెల్లించాలని, కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ పార్టీ తరపున రూ.లక్ష చెక్కును బాధిత కుటుంబానికి అందజేశారు. ఇంటి నిర్మాణం కోసం రూ.10 లక్షల ఆర్థిక సాయం చేస్తున్నట్టు తెలిపారు. కేటీఆర్ వెంట ఎంపీ వద్దిరాజు రవిచంద్ర, ఎమ్మెల్సీ గోరటి వెంకన్న, మాజీ మంత్రులు శ్రీనివాస్‌గౌడ్, లక్ష్మారెడ్డి, నిరంజన్‌రెడి ఉన్నారు.

# కక్షలు కట్టడం కాదు...ముందు ఆస్పత్రి కట్టు రేవంత్‌రెడ్డి

ఎవరు ఏం చేశారో అసెంబ్లీ వేదికగా తేల్చుకుందాం్ణఅని శాసనసభలో బీఆర్ఎస్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ తన్నీరు హరీశ్‌రావు అన్నారు. ఇటీవల ములుగు జిల్లా ఏటూరునాగారం మండలంలో దేవాదుల ఎత్తిపోతల పంప్‌హౌస్ పరిశీలన అనంతరం సీఎం రేవంత్‌రెడ్డి సాగునీటి ప్రాజెక్టులపై చేసిన వ్యాఖ్యలపై హరీశ్‌రావు స్పందించారు. వరంగల్‌లో 24 అంతస్తులతో నిర్మితమవుతున్న సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రి పనులను మాజీ మంత్రులు ఎర్రబెల్లి దయాకర్‌రావు, సత్యవతి రాథోడ్ తదితరులతో కలిసి మంగళవారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా హరీశ్‌రావు మాట్లాడుతూ...దేవాదుల పనులు చేయడం చేతగాక మంత్రులకో డెడ్ లైన్, ముఖ్యమంత్రికో డెడ్‌లైన్ పెడుతూ దేవాదుల ప్రాజెక్టును కాంగ్రెస్ సర్కార్ ఆగమాగం చేస్తోందన్నారు. రోజుకో డేట్ మారుతోందే తప్ప ప్రాజెక్టులో అంగుళం పని కూడా ముందుకు సాగడం లేదన్నారు. రెండున్నరేళ్లలో ముఖ్యమంత్రి గోదావరి మీద ఒక్క ప్రాజెక్టు అయినా కట్టారా? అని మండిపడ్డారు. మొన్న ఉత్తమ్ రివ్యూలో మాట్లాడుతుంటే, ఆయన్ను ఆపి కడియం శ్రీహరికి దేవాదులపై మంచి నాలెడ్జ్ ఉంది, తర్వాతి సమీక్షలో ఆయన్ను పిలవండి అని సీఎం అనడం ఇరిగేషన్ మంత్రిని అవమానించడమేనన్నారు. కేసీఆర్‌కు మంచి పేరు వస్తుందనే అక్కసుతోనే.. వరంగల్ సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రి పనులను కావాలనే నత్తనడకన సాగిస్తున్నారని హరీశ్‌రావు అన్నారు. 2024 దసరాకే ఇది ప్రారంభం కావాల్సిందని, వెంటనే సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రి పనులు పూర్తి చేసి ప్రారంభించకపోతే బీఆర్ఎస్ పక్షాన వరంగల్ గడ్డపైనే నిరాహారదీక్షకు దిగుతామని ప్రకటించారు. జర్నలిస్టులకు ఎలాంటి నిబంధనలు లేకుండా అక్రిడిటేషన్లు ఇవ్వాలన్నారు.తెలంగాణ కలల ప్రాజెక్టు కాళేశ్వరం రూపుదిద్దుకోవడం వెనుక కఠినమైన శ్రమ, అంతర్రాష్ట్ర వివాదాలు లేకుండా చూసుకోవాలన్న మంచి ఉద్దేశం ఉన్నాయని నీటిపారుదలశాఖ మాజీ మంత్రి హరీశ్‌రావు హైకోర్టుకు విన్నవించారు. మహారాష్ట్రతో వివాదాలు, న్యాయపరమైన చిక్కులు లేకుండా ఉండేలా ఈ ప్రాజెక్టు డిజైనింగ్ జరిగిందని తెలిపారు. అందువల్ల ప్రాజెక్టులో అక్రమాలు జరిగాయని పేర్కొంటూ జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ ఇచ్చిన నివేదికను కొట్టేయాలని కోరారు. ఘోష్ రిపోర్ట్‌ను కొట్టివేయాలని కోరుతూ మాజీ సీఎం కేసీఆర్, మాజీ మంత్రి హరీశ్‌రావు, ఐఏఎస్ అధికారులు ఎస్కే జోషి, స్మితా సబర్వాల్ హైకోర్టులో వేర్వేరుగా దాఖలు చేసిన పిటిషన్లపై ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ అపరేశ్‌కుమార్ సింగ్, జస్టిస్ మొహియుద్దీన్ ధర్మాసనం బుధవారం విచారణ చేపట్టింది. హరీశ్ తరపున సీనియర్ న్యాయవాది ఆర్యమ సుందరం వాదనలు ప్రారంభించారు. 2005లో అప్పటి ఉమ్మడి రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం ప్రాణహిత- చేవెళ్ల ప్రాజెక్టును ప్రతిపాదించిందని, అది ఆచరణ సాధ్యం కాదనే ఉద్దేశంతో తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత కాళేశ్వరం ప్రాజెక్టుకు రూపకల్పన చేసినట్లు తెలిపారు. ఎంతో శ్రమకు ఓర్చి పూర్తిస్థాయి చర్చల తర్వాత సెంట్రల్ వాటర్ కమిషన్ సూచనలతో మహారాష్ట్ర ప్రభుత్వంతో ఒప్పందం చేసుకున్నారని తెలిపారు. ఆ తర్వాత అనతి కాలంలోనే కాళేశ్వరం ప్రాజెక్టును చేపట్టారని చెప్పారు. గోదావరి నది వెంట మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీలు నిర్మించారని వివరించారు. జస్టిస్ ఘోష్ కమిషన్ హరీశ్‌ను సాక్షిగా మాత్రమే పిలిచిందని, సాక్షిగా పిలిచి అవినీతి ఆరోపణలు చేయడం సమంజసం కాదని పేర్కొన్నారు. ప్రాజెక్టు నిర్మాణంలో ఎలాంటి ఇంజినీరింగ్ లోపాలు లేవని కేవలం రాజకీయ దురుద్దేశంతో కమిషన్ వేశారని ఆరోపించారు. అనంతరం కేసీఆర్ తరపున మరో సీనియర్ న్యాయవాది దామ శేషాద్రి నాయుడు వాదనలు మొదలు పెట్టారు.

# ప్రధాని మోదీకి ఇజ్రాయెల్ అత్యున్నత పురస్కారం 'స్పీకర్ ఆఫ్ ద కెనెసెట్ మెడల్' దక్కింది.

రక్షణ, వ్యాపార, వాణిజ్య రంగాల్లో ఇరుదేశాల మధ్య కీలక ఒప్పందాలు జరిగాయి. విద్య, వ్యవసాయం, వాణిజ్యం, సైబర్ సెక్యూరిటీ, సర్వీస్ సెక్టార్, సైన్స్ అండ్ టెక్నాలజీ, ఆవిష్కరణల రంగంలో అవగాహన ఒప్పందం కుదిరింది. ఇజ్రాయెల్‌లో యూపీఐ వాడకంపైనా భారత్ ఒప్పందం కుదుర్చుకుంది.ఇజ్రాయెల్‌లో ప్రధాని మోదీ రెండో రోజు పర్యటన కొనసాగుతోంది. హోలోకాస్ట్ మెమోరియల్ యాద్ వషెమ్‌ను ప్రధాని సందర్శించారు. హోలో కాస్ట్ మృతులకు ప్రధాని మోదీ నివాళులర్పించారు. 2017లోనూ యాద్ వషెమ్‌ను మోదీ సందర్శించారు. రెండవ ప్రపంచ యుద్ధం సమయంలో (19411945) హోలోకాస్ట్‌లో 60 లక్షల మంది యూదులను హిట్లర్ పొట్టనపెట్టుకున్న సంగతి తెలిసిందే. యూదులను సామూహికంగా హత్య చేయడాన్ని 'హోలోకాస్ట్' అని పిలుస్తారు. హీబ్రూ భాషలో దీనిని 'షోవా' అంటారు.. దీని అర్థం 'పెద్ద విపత్తు' టెల్ అవీవ్‌లోని బెన్ గురియన్ విమానాశ్రయంలో ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహు తన భార్యతో కలిసి మోదీకి స్వయంగా స్వాగతం పలికారు. 'ప్రియమైన మిత్రునికి స్వాగతం' అంటూ మోదీని ఆయన ఆత్మీయంగా ఆలింగనం చేసుకున్నారు. భారత ప్రధానికి స్వాగతం పలకడాన్ని గొప్ప గౌరవంగా భావిస్తున్నట్టు చెప్పారు. ఆయనతో తనకు వ్యక్తిగతంగా కూడా అతి సన్నిహిత బంధముందని అనంతరం ఎక్స్ పోస్టులో నెతన్యాహు గుర్తు చేసుకున్నారు. కాగా, ప్రధాని మోదీకి ఇజ్రాయెల్ అత్యున్నత పురస్కారం 'స్పీకర్ ఆఫ్ ద కెనెసెట్ మెడల్' దక్కింది. ఆ దేశ పార్లమెంటు 'కెనెసెట్' అందజేసే ఈ అత్యున్నత పురస్కారాన్ని అందుకున్న తొలి భారత ప్రధాని ఆయనే. కెనెసెట్ స్పీకర్ అమీర్ ఒహానా మోదీకి ఆ మెడల్‌ను ప్రదానం చేశారు. ఇరుదేశాల మధ్య సంబంధాల బలోపేతానికి చేస్తున్న కృషికి గుర్తింపుగా ఆయనకు ఈ పురస్కారం అందజేసినట్టు పేర్కొన్నారు.2018లో పాలస్తీనా కూడా మోదీకి తమ అత్యున్నత పౌర పురస్కారం 'గ్రాండ్‌కాలర్ ఆఫ్ ద స్టేట్ ఆఫ్ పాలస్తైన్' అందజేసింది. ఆ రెండు శత్రు దేశాల నుంచీ అత్యున్నత పురస్కారాలు అందుకుతున్న అరుదైన నాయకునిగా మోదీ నిలిచారు. ఇజ్రాయెల్ పార్లమెంటులో ప్రసంగించిన తొలి భారత ప్రధాని కూడా ఆయనే. ఇజ్రాయెల్ స్వాతంత్ర్యం తర్వాత ఒకే రోజులో జరిగిన అత్యంత ఘోరమైన దాడిగా నిలిచిన హమాస్ దాడిని భారత ప్రధాని నరేంద్ర మోదీ తీవ్రంగా ఖండించారు. హమాస్ 2023 అక్టోబర్ 7న ఇజ్రాయెల్ భూభాగం, సముద్రం, గగనతలం నుంచి సమన్వయ దాడి జరిపింది. ఈ దాడిలో సుమారు 1,200 మంది ఇజ్రాయెల్ పౌరులు, సైనికులు ప్రాణాలు కోల్పోయారు.తాజా ఇజ్రాయెల్ పర్యటనలో మోదీ హమాస్ దాడి గురించి ఇజ్రాయెల్ పార్లమెంట్ (క్నెసెట్)లో ప్రసంగించారు. అక్టోబర్ 7న హమాస్ చేసిన దాడి అమానుషమైనది. 1.4 బిలియన్ భారతీయుల తరపున నేను సంతాపం తెలియజేస్తున్నాను. ఇజ్రాయెల్ బాధను భారత్ అనుభవిస్తోంది. ఉగ్రవాదానికి వ్యతిరేకంగా పోరాటంలో మేము మీతో ఉన్నాం అని హామీ ఇచ్చారు.ముంబైలో జరిగిన 26/11 ఉగ్రదాడిని ప్రస్తావిస్తూ..'భారతదేశానికి కూడా ఇలాంటి గాయాలు ఉన్నాయి. ఉగ్రవాదం ఎంతటి విషాదాన్ని మిగులుస్తుందో మాకు తెలుసన్నారు. ఈ ప్రసంగం ద్వారా మోదీ, ఉగ్రవాదం ఒక దేశానికే పరిమితం కాకుండా ప్రపంచానికి ముప్పుగా అభివర్ణించారు. ఉగ్రవాదం ఎక్కడైనా జరిగితే, అది మానవత్వంపై దాడి చేసినట్లేనని స్పష్టం చేశారు. ఉగ్రవాదాన్ని అన్ని రూపాల్లోనూ సమూలంగా అంతం చేయడమే భారత్ లక్ష్యం. ఈ విషయంలో భారత్, ఇజ్రాయెల్‌ది ఒకే వైఖరి. ఎవరేమన్నా, ఎన్ని చెప్పినా ఉగ్రవాదం ఏవిధంగానూ సమర్థనీయం కాదు. ఈ విషయంలో మరో మాటకు తావు లేదు. ఇజ్రాయెలీలపై హమాస్ పాల్పడ్డ ఆటవిక దాడి తాలూకు బాధను భారతీయులందరమూ అనుభవించాం.

# దేశ యువత, ప్రజలకు దేశ యువత, ప్రజలకు రాహుల్‌గాంధీ క్షమాపణ చెప్పాలి

ముందుగా లంగర్ హౌస్‌లోని గాంధీ విగ్రహానికి నివాళి అర్పించి అనంతరం అత్తాపూర్ మూసీ పరివాహక ప్రాంతాల్లో పర్యటించి బాధితులతో మాట్లాడారు. అనంతరం బండ్లగూడ జాగిర్ పరిధిలోని మధు పార్కు రిడ్జ్ అపార్ట్‌మెంట్లో నివాస్థితులతో సమావేశం అయ్యారు.అనంతరం హైదర్ షా కోట్ కాలనీలో స్థానికులతో సమావేశమై మాట్లాడారు. మూసీ ప్రాజెక్టు పేరుతో ఇళ్లను కూల్చివేయాలని యత్నిస్తే బీజేపీ ఎట్టి పరిస్థితుల్లో అడ్డుకుంటుందని హెచ్చరించారు. బ్యాంకు రుణాలతో కట్టుకున్న ఇళ్లను కూల్చడం అన్యాయమని, గాంధీ విగ్రహం లేదా ఇతర నిర్మాణాల పేరుతో ప్రజల జీవితాలను నాశనం చేయవద్దని అన్నారు. మూసీ అభివృద్ధి పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం రియల్ ఎస్టేట్ వ్యాపారం చేయాలని చూస్తుందని. మూసినది శుద్ధి కోసం ట్రీట్‌మెంట్ ప్లాంట్లు, సివరేజ్ ప్లాంట్లు నిర్మించడం ద్వారా నిజమైన అభివృద్ధి సాధ్యమని, కానీ వాటిని పక్కన పెట్టి ప్రజల ఇళ్లపై గడ్డపార వేయడం సరైంది కాదన్నారు.మూసీ ప్రాజెక్టు కోసం కేంద్ర ప్రభుత్వం అనుమతులు ఇచ్చిందని కాంగ్రెస్ నాయకులు తప్పుడు ప్రచారాలు చేస్తున్నారని తీవ్రస్థాయిలో రామచందర్ రావు ధ్వజమెత్తారు. సరైన ఇూ= లేకుండా ప్రాజెక్టును ముందుకు తీసుకెళ్తున్నారని విమర్శించారు. ప్రాజెక్టు నిర్మాణానికి గవర్నమెంట్ ఆఫ్ ఇండియా అనుమతి లేదని స్పష్టం చేశారు. ఏ ఇంటిపై గడ్డపార పడిన బీజేపీ అడ్డుకుంటుందని, ప్రజలు భయపడాల్సిన అవసరం లేదని, అవసరమైతే కేంద్ర స్థాయిలో పోరాటం కొనసాగిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు రాజ భూపాల్ గౌడ్, రాజేంద్రనగర్ నియోజకవర్గం ఇన్చార్జి తోకల శ్రీనివాస్ రెడ్డి, నాయకులు నిరుడు శేఖర్ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.తమ జీవితాలను నాశనం చేయవద్దని మూసీ పరివాహక బాధితులు బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్ రామచందర్ రావు ఎదుట తమ గోడు వెళ్లబోసుకున్నారు. కాంగ్రెస్ సర్కారు అడ్డగోలుగా వ్యవహరిస్తుందని ధ్వజమెత్తారు. రూపాయి రూపాయి పోగు చేసుకుని ఇళ్లను కట్టుకుంటే కూల్చివేయడానికి కుట్ర పండుతుందని ఆరోపించారు. గతంలో తాము నిర్మాణ సమయంలో అన్ని పర్మిషన్లు తీసుకొని కట్టుకున్నామని, ఇప్పుడు ఎలా కూల్చేస్తారని ప్రశ్నించారు.లోక్‌సభ ప్రతిపక్ష నేత, కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ఇటీవల కోటద్వార్ 'వీరు పిరికిపందలు.. ఏమీ చేయలేరు' అని మాట్లాడిన మాటలు సెగలు పుట్టిస్తున్నాయి.ఈ క్రమంలోనే ఆయన వ్యాఖ్యలపై తెలంగాణ బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్ రావు తీవ్రంగా మండిపడ్డారు. 'పిరికిపంద' అనే పదం నిజానికి కాంగ్రెస్ పార్టీకే సరిగ్గా సరిపోతుందని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ అధికారంలో ఉన్నప్పుడు ఉగ్రవాదాన్ని అరికట్టడంలో పూర్తిగా విఫలమైందని, దేశంలో మతతత్వాన్ని, ద్వేషాన్ని ప్రోత్సహించిందని ఆయన ఆరోపించారు. ఇతరులను విమర్శించే ముందు, గత కొన్నేళ్లుగా తమ పార్టీ పనితీరు ఎలా ఉందో కాంగ్రెస్ నేతలు ఆత్మపరిశీలన చేసుకోవాలని ఆయన సూచించారు. అధికారం ఉన్నప్పుడు దేశ భద్రతను కాపాడలేకపోయిన కాంగ్రెస్, ఇప్పుడు ఇతరుల గురించి మాట్లాడటం హాస్యాస్పదమని రామచందర్ రావు కామెంట్ చేశారు.

# ద్వజస్థంభ ప్రారంభోత్సవ వేడుకలో జనసేన నాయకులు: ప్రేమ కుమార్



**నిజం న్యూస్ కూకట్పల్లి ప్రతినిధి, ఫిబ్రవరి 26**:ఈరోజు మూసాపేట్ గూడ్స్ షెడ్ రోడ్ లో శ్రీశ్రీశ్రీ రేణుకా ఎల్లమ్మ తల్లి ఆలయ ద్వజస్థంభ ప్రారంభోత్సవానికి జనసేన నాయకులు పండుగ సూర్య పండుగ కుటుంబ సభ్యుల ఆహ్వానం మేరకు జనసేన పార్టీ కూకట్పల్లి ఇంచార్జి ముమ్మారెడ్డి ప్రేమ కుమార్ హాజరై అమ్మవారిని దర్శించుకుని తీర్ధ ప్రసాదాలు స్వీకరించారు.ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు నందగిరి సతీష్, బొర్రా వెంకట్ అప్పారావు, కొల్లా శంకర్, వేముల మహేష్, కిషోర్ నాగరాజు, మండలి అనిల్,బడే విశ్వేశ్వర్ రావు,కలిగినీడి ప్రసాద్, పోలేబోయిన శ్రీనివాస్, చిట్టి బాబు, ప్రభుచైతన్య,రణదీప్,సుదర్శన్,రాము, మురళి , పులగం సుబ్బు, అప్పారావు, మాధవి ,ప్రదీప్, జనసైనికులు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణలో జనసేన పార్టీ ఉద్యమి సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ప్రారంభించిన సైబరాబాద్

### కార్పొరేషన్ ఇంచార్జ్ : ప్రేమ కుమార్.




**నిజం న్యూస్ కూకట్పల్లి ప్రతినిధి, ఫిబ్రవరి 26**ఈ రోజు ఉదయం మూసాపేట్ గూడ్స్ షెడ్ రోడ్ సమీపంలోని సబ్-రిజిస్ట్రేషన్ కార్యాలయం వద్ద ఉన్న శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన సైబరాబాద్ కార్పొరేషన్ ఇంచార్జ్ ముమ్మారెడ్డి ప్రేమ కుమార్ , అనంతరం తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా ప్రారంభమైన జనసేన ఉద్యమి సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ఘనంగా ప్రారంభించారు.ఈ సందర్భంగా ప్రేమ కుమార్ మాట్లాడుతూ, జనసేన పార్టీ సిద్ధాంతాలు --సామాజిక న్యాయం, పారదర్శక పాలన, యువతకు అవకాశాలు మరియు ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నామని పేర్కొన్నారు. "జనసేన ఉద్యమి" కార్యక్రమం ద్వారా పార్టీకి కట్టుబడి పనిచేసే క్రియాశీలక సభ్యులను తయారు చేసి, గ్రామ స్థాయి నుండి పట్టణ స్థాయి వరకు బలమైన సంస్థాగత నిర్మాణం చేయడం ప్రధాన ఉద్దేశమని తెలిపారు. జనసేన సాదక్ బాధ్యతలు, వారి పాత్ర, ప్రజల సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లడం, సభ్యత్వం ద్వారా ఉద్యమిలను పార్టీ లోకి ఆహ్వానించి పార్టీనీ బలోపేతం చెయ్యాలని కోరారు.ఈ కార్యక్రమంలో సైబరాబాద్ కార్పొరేషన్ జనసేన నాయకులు నందగిరి సతీష్, బొర్రా వెంకట్ అప్పారావు, కొల్లా శంకర్, వేముల మహేష్, కిషోర్ నాగరాజు, మండలి అనిల్,బడే విశ్వేశ్వర్ రావు,కలిగినీడి ప్రసాద్, పోలేబోయిన శ్రీనివాస్, చిట్టి బాబు,ప్రభు చైతన్య,రణదీప్,సుదర్శన్,రాము, మురళి , పులగం సుబ్బు, అప్పారావు, మాధవి ,ప్రదీప్, జనసైనికులు తదితరులు పాల్గొన్నారు.

## హైడ్రాకు మరోసారి మొట్టికాయలు వేసిన హైకోర్టు

### ప్రైవేట్ భూమిలో ఫెన్సింగ్ వేసిన హైడ్రా

### ఫెన్సింగ్ తీసేవరకు బాధితులకు రోజుకు రూ.1 లక్ష జరిమానా చెల్లించాలని ఆదేశం





**నిజం న్యూస్ హైదరాబాద్, ఫిబ్రవరి 26** ఉప్పల్ - మల్లాపూర్‌లోని భాభానగర్ సొసైటీలో రెండు 500 చదరపు గజాల ప్రైవేట్ ప్లాట్లకు కంచె వేసిన హైడ్రాదీనిపై హైకోర్టులో పిటిషన్ వేసిన ప్లాట్ల యజమానులుదీనిపై విచారణ జరిపి కంచెను వెంటనే తొలగించాలని ఆదేశించి, రూ.1 లక్ష జరిమానా విధించిన హైకోర్టుఈ జరిమానాను పిటిషనర్లకు చెప్పించాలని.. అలాగే కంచె తొలగించే వరకు పిటిషనర్లకు రోజు రూ.1 లక్ష చొప్పున జరిమానా చెల్లించాలని ఆదేశించిన హైకోర్టు

# ప్రభుత్వం కొత్త పథకం...



ఈరోజు నుండి, భారతదేశంలో రక్త అవసరాలకు "104" ప్రత్యేక నంబర్ కానుంది. "దీశ్రీశీసబిూఅబిఝశ్రీశ్రీ" అనేది సేవ పేరు. ఈ నంబర్‌కు కాల్ చేసిన తర్వాత,40 కిలోమీటర్ల పరిధిలో, నాలుగు గంటల్లోపు,రక్తం డెలివరీ అవుతుంది... బాటిల్ కు రూ. 450/- మరియు రవాణాకు రూ.100/- దయచేసి ఈ సందేశాన్ని మీరు సంప్రదించిన ఇతర స్నేహితులు, బంధువులు, సమూహాలకు ఫార్వార్డ్ చేయండి.చీశీవ --- ఈ సౌకర్యం చాలా మంది ప్రాణాలను కాపాడుతుంది...

## తెలంగాణలో పెరగనున్న వాహనాల ధరలు


GOVERNMENT OF TELANGANA
ABSTRACT
TRANSPORT, ROADS & BUILDINGS (Tr.I) DEPARTMENT
ORDER:
NOTIFICATION
(BY ORDER AND IN NAME OF THE GOVERNOR OF TELANGANA)
VIKAS RAJ
SPECIAL CHIEF SECRETARY TO GOVERNMENT
//FORWARDED :: BY ORDER//
SECTION OFFICER

**నిజం న్యూస్ హైదరాబాద్, ఫిబ్రవరి 26**:మార్చి 1వ తేది నుండి కొత్త వాహనాలపై రహదారి భద్రత పన్ను పేరిట రూ.2,000 నుండి రూ.10,000 వరకు వసూలు చేసేందుకు రవాణా శాఖ ఉత్తర్వులుతెలంగాణలో మార్చి 1వ తేదీ నుండి కొనుగోలు చేసే వాహనాలపై భద్రత పన్ను(రోడ్ సేఫ్టీ సెస్) వసూలు చేసే నిబంధన అమలు చేయనున్న కాంగ్రెస్ ప్రభుత్వంఈ పన్నుతో ఏడాదికి రూ.270 కోట్ల ఆదాయం వస్తుందని అంచనాకార్లు, ప్రయాణికులను తీసుకెళ్లే ఆటోలు, ఇతర నాన్ ట్రాన్స్‌పోర్ట్ వాహనాలపై రూ.2,000 నుండి రూ.10,000 చెల్లించాలని, రిజిస్ట్రేషన్ సమయంలోనే ఈ పన్ను చెల్లించాల్సి ఉంటుందని ఉత్తర్వులు జారీ చేసిన రవాణా శాఖ

## నేటి నుంచి రాజ్యసభ ఎన్నికలకు నామినేషన్ల స్వీకరణ



10 రాష్ట్రాల్లో జరగనున్న 37 రాజ్యసభ ఎన్నికలకు నేటి నుంచి నామినేషన్లు స్వీకరించనున్నారు. మార్చి 5 వరకు నామినేషన్లు స్వీకరించి 6న పరిశీలించనున్నారు. మరోవైపు తెలంగాణలో ఏప్రిల్ 9న దీ=ూ ఎంపీ సురేశ్ రెడ్డి, కాంగ్రెస్ ఎంపీ అభిషేక్ మను సింఘ్వీల పదవీకాలం ముగియనుంది. దీంతో ఈ రెండు స్థానాల భర్తీకి ఈసీ నేడు నోటిఫికేషన్ విడుదల చేయనుంది. శాసనసభలో సంఖ్యాబలం దృష్ట్యా ఈ స్థానాలు కాంగ్రెస్ కే దక్కే అవకాశం కనిపిస్తోంది.

## జేఎన్టీయూహెచ్ లో ఘనంగా సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ 287వ జయంతి ఉత్సవాలు






**నిజం న్యూస్ కూకట్పల్లి ప్రతినిధి, ఫిబ్రవరి 26**:జేఎన్టీయూహెచ్ యొక్క రాజ/రూ సెల్ క్యాంపస్‌లో సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ 287వ జయంతిని జరుపుకుంది. మాజీ శాసన మండలి సభ్యుడు (మీూజ) , వ్యవసాయ ఆరోగ్య సంక్షేమ కమిషన్ సభ్యుడు మరియు ఆల్ ఇండియా బంజారా సేవా సంఘ్ రాష్ట్ర అధ్యక్షుడు సబావత్ రాములు నాయక్ ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు, జేఎన్టీయూహెచ్ వైస్-ఛాన్సలర్ డాక్టర్ టి. కిషన్ కుమార్ రెడ్డి ఈ కార్యక్రమానికి గౌరవ అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా. రామాలు నాయక్ మాట్లాడుతూ, సంత్ సేవాలాల్ మహారాజ్ యొక్క కాలాతీత బోధనలు, సామాజిక సేవ, స్ఫూర్తిదాయక నాయకత్వాన్ని గుర్తుచేసుకున్నారు. ఈ కార్యక్రమాన్ని నిర్వహించడానికి రాజ/రూ సెల్, విద్యార్థుల కృషిని ఆయన ప్రశంసించారు. విద్య మార్పుకు అత్యంత శక్తివంతమైన ఏజెంట్ అని ఆయన పేర్కొన్నారు, విద్యార్థులు తమ అధ్యయనాలకు అంకితభావంతో ఉండాలని సూచించారు. ప్రతి ఒక్కరూ సాంస్కృతిక విలువలు, భాష, సంప్రదాయాన్ని పరిరక్షించడానికి, రాజ్యాంగ విలువలను పెంపొందించడానికి కృషి చేయాలని ఆయన పునరుద్ఘాటించారు. విశ్వవిద్యాలయ అధ్యాపకులు, విద్యార్థులకు తన నిరంతర మద్దతును ఆయన హామీ ఇచ్చారు, తన దృష్టికి తీసుకురాబడిన ఏదైనా సమస్యను పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. సంత్ సేవా లాల్ ప్రదర్శించిన ఐక్యత, సేవ , నైతిక బాధ్యత యొక్క విలువలను పాటించాలని , సామాజిక సామరస్యం, శ్రేయస్సును పెంపొందించడానికి దోహదపడాలని వైస్-ఛాన్సలర్ విద్యార్థులు, అధ్యాపకులకు సూచించారు.ఈ వేడుకల్లో పాల్గొన్న విశిష్ట సభ్యులలో మలోతు నెహ్రూ నాయక్, సబావత్ దశరథ్, అడ్మిషన్స్ డైరెక్టర్ డాక్టర్ బి. బాలు నాయక్, విశ్వవిద్యాలయ లైబ్రేరియన్ డాక్టర్ ఎన్. రూప్సింగ్ నాయక్, యుసిఇఎస్టిహెచ్ ప్రిన్సిపాల్ డాక్టర్ జి. వి. నరసింహా రెడ్డి, యుసిఎంబి ప్రిన్సిపాల్ డాక్టర్ ఎ. బలరామ్ నాయక్, ప్రిన్సిపాల్, ఖజజుజీ, ప్రొఫెసర్ జి. నరసింహా, ప్రొఫెసర్ ఎల్. సైదా నాయక్, ప్రొఫెసర్ సమ్మలాల్ నాయక్, గాయకుడు రాము రాథోడ్ ఉన్నారు. ఈ వేడుకల్లో సాంస్కృతిక ప్రదర్శనలు, ప్రముఖులచే క్రీడా బహుమతుల పంపిణీ ఉన్నాయి. ఈవెంట్ కన్వీనర్, ఎస్సీ/ఎస్టీ సెల్ జెఎన్‌టియుహెచ్ కో-ఆర్డినేటర్ ప్రొఫెసర్ బి. క్రాంతి కిరణ్ ధన్యవాదాలను ప్రతిపాదించారు, సామరస్యం, విద్య, సమాజ అభివృద్ధిని ప్రోత్సహించడానికి సమిష్టి నిబద్ధతతో కార్యక్రమం ముగిసింది.

# తెలంగాణ మైనార్టీలకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పెద్దపీట: అరికెపూడి గాంధీ

**నిజం న్యూస్ శేర్లింగంపల్లి ప్రతినిధి, ఫిబ్రవరి 26**:తెలంగాణ మైనారిటీలకు ముఖ్యమంత్రి వర్యులు రేవంత్ రెడ్డి గొప్ప కానుక ఇచ్చారు అని, తెలంగాణ మైనారిటీల సంక్షేమం కోసం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చరిత్రాత్మక అడుగు వేసింది అని ,1. ఈ స్కూటర్ 2. టూల్ కిట్లు రెండు సరికొత్త పథకాలను ప్రారంభించింది అని .అర్హులైన లబ్ధిదారులు ఈ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని ాూజ చైర్మన్ గాంధీ తెలియచేసారు. ఈ సందర్భంగాాూజ చైర్మన్ గాంధీ మాట్లాడుతూ తెలంగాణ మైనారిటీలకు ముఖ్యమంత్రి వర్యులు రేవంత్ రెడ్డి గొప్ప కానుక ఇచ్చారు అని, తెలంగాణ మైనారిటీల సంక్షేమం కోసం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చరిత్రాత్మక అడుగు వేసింది అని,రాష్ట్ర ప్రభుత్వం,మైనార్టీల ఆర్థికాభ

ివృద్ధి, స్వయం ఉపాధి అవకాశాల కల్పన లక్ష్యంగా తెలంగాణ మైనారిటీస్ ఫైనాన్స్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో ఆర్థిక సహాయం పథకం 2025- 26 ఆర్థిక సంవత్సరానికి అమలులోకి తీసుకువచ్చినట్లు, అర్హులైన ప్రతి ఒక్కరు ఈ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని ాూజ చైర్మన్ గాంధీ తెలియచేసారు.పేద ముస్లిం వారికి టూల్ కిట్లు జనరేటర్ల పంపిణీ ,రాళ్లు కత్తిరించే వృత్తిలో నిమగ్నమైయిన వారికి పునరావాసం, జీవనోపాది పెరుగుదల లక్ష్యంగా ఈ పథకం అమలు చేయబడుతుంది అని ాూజ చైర్మన్ గాంధీ తెలియచేసారు. ఈ పథకం ప్రతి లబ్దిదారుడికి రూ. 60,000 రూపాయలు చొప్పున,రూ. 10,000 విలువైన టూల్ కిట్,రూ. 50,000 ల విలువైన జనరేటర్ ను 100 శాతం సబ్సిడీతో ఒకేసారి అందించబడుతుంది అని, అదేవిధంగా రెండవది మైనారిటీ యువతకు ఎలక్ట్రికల్ ఈ స్కూటర్ల పంపిణీ పథకంలో భాగంగా మైనార్టీ యువత(పురుషులు) ఆర్థికంగా బలోపేతం కావడానికి ,ఉపాధి అవకాశాలు కల్పించేందుకు ఎలక్ట్రికల్ స్కూటర్ అమలులో ఉంది. ఈ పథకంలో ఈ స్కూటర్ యూనిట్ వ్యయం సుమారు రూ. 1.50 లక్షలు కాగా అందులో 80 శాతం సబ్సిడీ (రూ.1.20 లక్షలు) ప్రభుత్వం అందిస్తుంది అని, మిగతా 20 శాతం( రూ.30,000) లబ్దిదారుడి వాటా గా ఉంటుంది అని, ఎంపికైన లబ్ధిదారులను ఉబర్/ రాపిడో/ ఓలా వంటి సేవా సంస్థలతో అనుసంధానం చేయడం ద్వారా స్వయం ఉపాధి అవకాశాలు కల్పించడం జరుగుతుంది అనిాూజ చైర్మన్ గాంధీ తెలియచేసారు .పైన పేర్కొన్న రెండు పథకాల కోసం ఆన్లైన్ దరఖాస్తులు తేదీ 20.2.26 నుండి 1.3.26 తేదీ వరకు రెండు పథకాల కింద ప్రయోజనాలను పొందడానికి ు+ూదీవీమీూ వెబ్ సైట్ ్రశీఎఎం.ఎ్రస్ర.్రశీజ.అఅ లో ఆన్‌లైన్ లో అప్లై చేసుకోవాలనిఆన్‌లైన్ రిజిస్ట్రేషన్ల ప్రారంభ తేదీ: ఇ20.02.2026ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్ల ముగింపు తేదీ: 01.03.2026 అర్ధరాత్రి వరకు ఉండును అని, అరులైన ప్రతి ఒక్కరూ, ముస్లిం



అండ్ మైనారిటీ యువత సద్వినియోగం చేసుకోవాలనిాూజ చైర్మన్ గాంధీ తెలియచేసారు.

## రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ (ఆర్ఎస్ఎస్), 100 సంవత్సరాలు పూర్తి చేసిన సందర్భంగా

### 'శతక్ 'చిత్రాన్ని ప్రదర్శన



**నిజం న్యూస్ కూకట్పల్లి ప్రతినిధి, ఫిబ్రవరి 26:**రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ (ఆర్ఎస్ఎస్) 100 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా, అనేక ఒడిదుడుకులను ఎదుర్కొంటూ మాతృభూమికి సేవ చేస్తూ సాగించిన సంఘ్ ప్రయాణాన్ని ఆవిష్కరించే 'శతక్' చలనచిత్రాన్ని కూకట్ పల్లి నియోజకవర్గ స్వయం సేవకులు మరియు బిజెపి కార్యకర్తల కోసం ప్రత్యేక ప్రదర్శనగా ఏర్పాటు చేశారు.ఈ ప్రత్యేక షోను కూకట్ పల్లి 'వై' జంక్షన్‌లోని "లేక్ షోర్ మాల్" లో వడ్డేపల్లి రాజేశ్వరరావు సౌజన్యంతో ప్రదర్శించారు. రాజేశ్వరరావు నియోజకవర్గంలోని సంఘ సేవకులు, పార్టీ కార్యకర్తలతో కలిసి ఈ చిత్రాన్ని వీక్షించారు. కార్యక్రమం ముగింపులో అందరూ కలిసి సమిష్టిగా "నమస్తే సదా వత్సలే " అంటూ ప్రార్థన చేశారు.ఈ సందర్భంగా రాజేశ్వరరావు మాట్లాడుతూ, ఆర్ఎస్ఎస్ దేశభక్తి, వ్యక్తిత్వ వికాసం సామాజిక సేవకు అంకితభావంతో శతాబ్ద కాలంగా నిరంతరం సేవలందిస్తోందని అన్నారు. "వ్యక్తి వికాసం నుంచి దేశ వికాసం" అనే లక్ష్యంతో సంఘ్ చేసిన కృషి దేశ సమగ్రత, సంస్కృతి పరిరక్షణకు ఎంతో దోహదపడిందని పేర్కొన్నారు. యువత సంఘ్ ఆదర్శాలను అనుసరించి సమాజ సేవలో ముందుండాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో నిజామాబాద్ జిల్లా ఇంచార్జ్ మాధవరం కాంతారావు కూకట్ పల్లి అసెంబ్లీ కన్వీనర్ శ్రీకర్ రావు, రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ సేవకులు, బిజెపి నాయకులు కార్యకర్తలు స్థానిక ప్రజలు తదితరులు పాల్గొని విజయవంతం చేశారు.

# పోలీసోంకీ నజర్ గల్లీ గల్లీ మే గస్త్

### కట్టుదిట్టంగా వాహన తనిఖీలు



**నిజం న్యూస్ కూకట్పల్లి ప్రతినిధి, ఫిబ్రవరి 26:**ెసైబరాబాద్ కమిషనరేట్ పరిధిలో పోలీసులు నిఘా కట్టుదిట్టం చేశారు. శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా 'విజిబుల్ పోలీసింగ్'ను ముమ్మరం చేస్తూ.. గల్లీ గల్లీలో గస్తీ పెంచారు. ఇందులో భాగంగా బాలానగర్ ఏసిపి నరేష్ రెడ్డి పర్యవేక్షణలో బాలానగర్, అల్లాపూర్ పోలీస్ స్టేషన్ల పరిధిలో గురువారం ప్రత్యేక వాహన తనిఖీలు నిర్వహించారు. అనుమానాస్పద కదలికలపై నిశితంగా దృష్టి సారించిన పోలీసులు.. వాహనదారులకు నిబంధనలపై అవగాహన కల్పించారు.బాలానగర్ ఇన్‌స్పెక్టర్ నరసింహ రాజు ఆధ్వర్యంలో గురుమూర్తినగర్ ప్రధాన రహదారి వద్ద తనిఖీలు చేపట్టారు. ప్రయాణికుల లైసెన్సులు, వాహన పత్రాలను పరిశీలించడంతో పాటు పెండింగ్ చలానాలు ఉన్న వాహనాలను గుర్తించారు. ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘిస్తే ఎదురయ్యే పరిణామాలను వాహనదారులకు వివరించారు.అటు అల్లాపూర్ ఇన్‌స్పెక్టర్ వెంకట్ రెడ్డి నేతృత్వంలో విష్ణు విస్తారా రోడ్డులో ముమ్మరంగా తనిఖీలు జరిగాయి. అనుమానిత వ్యక్తులను విచారించడంతో పాటు వాహనాల కదలికలపై నిఘా ఉంచారు. ప్రజల భద్రత దృష్ట్యా ఈ తనిఖీలు నిరంతరం కొనసాగుతాయని పోలీసులు స్పష్టం చేశారు.

## సున్నం చెరువులో హైడ్రా వదిలేసిన భూమిని ప్రభుత్వ భూమిగా నిర్ధారించడంతో సంతోషమని

### ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు...



**నిజం న్యూస్ కూకట్పల్లి ప్రతినిధి, ఫిబ్రవరి 26**: హైడ్రా కమిషనర్ రంగనాథ్ వివరణపై స్పందిస్తూ ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు వ్యాఖ్యలు...సున్నం చెరువులోని 29, 30 సర్వే నంబర్ల భూమి ప్రభుత్వ భూమేనని రెవెన్యూ రికార్డుల్లో స్పష్టమని తెలిపారు...అసోసియేషన్, స్థానికుల ఫిర్యాదులతో స్వయంగా వెళ్లి పరిశీలించానన్నారు...ఆ భూమిని హైడ్రా టేకప్ చేసి పార్క్‌గా అభివృద్ధి చేసి ప్రజలకు ఉపయోగపడేలా చేయాలని, లేకపోతే కబ్జాలకు అవకాశం ఉంటుందని హెచ్చరించారు...కాంగ్రెస్‌కు చెందిన కొందరు వ్యక్తులు ఆ భూమిపై అగ్రిమెంట్లు చేసుకున్నట్లు సమాచారం ఉందన్నారు...గతంలో ఎంఆర్వో, ఇరిగేషన్ తదితర శాఖలు కలిసి ఫెన్సింగ్ చేసినట్లు చెప్పారు...హైడ్రా కమిషనర్‌కు చిత్తశుద్ధి ఉంటే మిగిలిన భూమిని కూడా టేకప్ చేసి ఫెన్సింగ్ చేయాలని, లేదంటే అనుమానాలు తలెత్తుతాయని వ్యాఖ్యానించారు...ఈ విషయంపై హైడ్రా కమిషనర్‌కు లేఖ రాయనున్నట్లు వెల్లడించారు...అభివృద్ధికి సహకరిస్తాను కానీ కబ్జాలను సహించబోనని స్పష్టం చేశారు...నల్లచెరువు, సున్నం చెరువుల అభివృద్ధికి ధన్యవాదాలు తెలిపినా, కబ్జాలు జరిగితే ఊరుకోనని హెచ్చరించారు...కూకట్పల్లి నియోజకవర్గంలో 1310 ఎకరాల భూమి కాపాడినట్లు చేసిన ప్రకటనను బహిర్గతం చేయాలని డిమాండ్ చేశారు...రాజకీయ నాయకుడిలా వ్యవహరిస్తూ ప్రజలను గందరగోళానికి గురి చేయొద్దని హైడ్రా కమిషనర్‌కు సూచించారు...కూకట్పల్లిలో ప్రభుత్వ భూమి నీ 148 డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు, పార్కులు, పాఠశాలలు, ఎస్టీపీలు, స్మశానవాటికలు నిర్మించామని పేర్కొన్నారు...తాను కాపాడిన భూముల విలువ వేల కోట్ల రూపాయలు అయినా, ఎప్పుడూ ప్రచారానికి ప్రాధాన్యం ఇవ్వలేదన్నారు...1310 ఎకరాల ప్రభుత్వ భూమి కూకట్పల్లిలో లేదని స్పష్టం చేశారు...కూకట్పల్లిలో కబ్జాలు జరిగితే నిర్ధారించి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు...శేర్లింగంపల్లి, కుత్బుల్లాపూర్ ప్రాంతాల భూములను కూకట్పల్లికి ముడిపెట్టొద్దని సూచించారు...నియోజకవర్గంలోని ప్రభుత్వ భూములన్నింటికీ తానే ఫెన్సింగ్ చేయించానని తెలిపారు...చెరువుల అభివృద్ధికి మద్దతు ఇస్తాను కానీ అక్రమాలను సహించనని స్పష్టం చేశారు...1007 సర్వే నంబర్ భూమిపై కూడా ఫిర్యాదు మున్సిపల్ కమిషనర్ కు చేసినట్లు, కోర్టులో ఉన్న భూమిపై తగిన చర్యలు తీసుకోవాలని హైడ్రా కమిషనర్‌ను కోరారు...

## జెఎన్‌జె జర్నలిస్టుల స్థలాలకు "వే అవుట్"కు సర్కారు కసరత్తు

### రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార పౌర సంబంధాలశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి




**నిజం న్యూస్ హైదరాబాద్, ఫిబ్రవరి 26:** రెండు దశాబ్దాలుగా పెండింగ్‌లో ఉన్న జవహర్‌లాల్ నెహ్రూ జర్నలిస్టు హౌసింగ్ సొసైటీ ఇళ్ల స్థలాల అంశంపై చిక్కులు లేకుండా ఒక "వే అవుట్" కోసం ప్రభుత్వం కసరత్తు చేస్తోందని రాష్ట్ర సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు.గురువారం సచివాలయం తన చాంబర్‌లో మంత్రులు, పొన్నం ప్రభాకర్, వివేక్ వెంకటస్వామిలతో కలిసి ఏర్పాటు చేసిన మీడియా సమావేశం అనంతరం జర్నలిస్టుల అంశంపై మంత్రి పొంగులేటి స్పందించారు. జెఎన్‌జె జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇచ్చేందుకు మార్గం చూపిస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు కూడా ఇప్పటికీ జేఎన్జే సొసైటీ జర్నలిస్టుల పట్ల సానుకూలంగా ఉన్నట్లు తెలిపారు. జర్నలిస్టుల బాధలు తెలుసునని మంత్రి అన్నారు. పేదలకు కాంగ్రెస్ ఇందిరమ్మ ప్రభుత్వం పేటెంట్‌గా ఉందని, ఖమ్మం జిల్లా వెలుగుమెట్లలో పేదల ఇండ్లు కూల్చిన అంశంపై అర్హులైన పేదలకు ఇందిరమ్మ ప్రభుత్వంలో ఇళ్లు కట్టి ఇస్తుందన్నారు.

# అతనంటే నాకు పిచ్చి ఇష్టం.. లవ్లీ బాయ్ అంటూ ప్రేమ కురిపించిన జబర్దస్త్ నటి



జబర్దస్త్ ద్వారా పాపులర్ అయిన వారిలో లేడీ కమెడియన్స్ కూడా చాలా మంది ఉన్నారు. జబర్దస్త్ షోలో స్కిట్స్ చేస్తూ ప్రేక్షకులను కడుపుబ్బా నవ్వించారు. వారిలో సత్య శ్రీ ఒకరు. జబర్దస్త్ లోనే కాదు పలు సినిమాల్లోనూ నటించింది ఈ చిన్నది. స్టార్ హీరోల సినిమాల్లో కీలక పాత్రల్లో, హీరోయిన్ ఫ్రెండ్స్ పాత్రల్లో నటించింది సత్య శ్రీ. రీసెంట్ గా రిలీజ్ అయిన నవీన్ పోలిశెట్టి నటించిన అనగనగా ఒకరాజు సినిమాలో హీరోయిన్ స్నేహితురాలిగా కనిపించింది ఈ ముద్దుగుమ్మ. ఇక ఇప్పుడు జబర్దస్త్ నుంచి బయటకు వచ్చి సినిమాల్లో బిజీ అయ్యింది సత్య శ్రీ. కాగా ఈ అమ్మడు ఇంటర్వ్యూలో ఆసక్తికర విషయాలను పంచుకుంది. సత్య శ్రీ మాట్లాడుతూ.. తనస్కూల్, కాలేజ్ రోజుల్లో చాలా మంది తనకు ప్రపోజ్ చేశారని, అయితే తాను వాటికి అంగీకరించలేదని ఆమె తెలిపారు. తన తండ్రి, అమ్మమ్మ చాలా స్ట్రిక్ట్, తన కుటుంబం గురించి తెలిసిన తర్వాత ఎవరూ తన వద్దకు వచ్చి మాట్లాడే సాహసం చేసేవారు కాదని సత్య శ్రీ చెప్పుకొచ్చింది. అయితే అప్పట్లో ఒక వ్యక్తి పదే పదే తన వెంటపడగా, తన తండ్రి జోక్యం చేసుకుని అతడిని పిచ్చి కొట్టుడు కొట్టారని, ఆ తర్వాత నుంచి ఆ వ్యక్తి తన జోలికి రాలేదని తెలిపింది. హైదరాబాద్?కు వచ్చిన తర్వాత తనకు ఎవరూ ప్రపోజ్ చేయకపోవడం తనకు ఆశ్చర్యాన్ని కలిగించిందని తెలిపింది.

ఎట్లా ఉండేవాడివి ఇలా మారిపోయావేంటన్న..!!

ప్రస్తుతానికి పెళ్లి చేసుకోవాలనే ఆసక్తి తనకు లేదని సత్య శ్రీ స్పష్టం చేసింది. తన స్నేహితులు , గ్రామీణ ప్రాంతాల్లో ఆడపిల్లలు ఎదుర్కొంటున్న వాస్తవ పరిస్థితులు తనని ఆలోచింపజేశాయని తెలిపింది. ఆడపిల్లల ఆశలను అణచివేసి పెళ్లిళ్లు చేయడం, చదువులను మధ్యలోనే ఆపేయడం, చిన్న వయసులోనే వివాహాలు చేయడం వంటి సమస్యలు తనని తీవ్రంగా కలిచివేశాయని, మగవాడు సంపాదించాలి, ఆడవాళ్లు పెళ్లి చేసుకోవాలి అనే పాతకాలపు ఆలోచనలను సత్య శ్రీ వెతిరేకించింది. ఆడపిల్లలు కూడా తమ తల్లిదండ్రులను పోషించగలరని, తన కుటుంబానికి తానే దిక్కై చూసుకుంటున్నానని తెలిపింది. పెళ్లిపైన ఆలోచన లేదని.. ప్రస్తుతం తన దృష్టి మొత్తం తన కెరీర్? పైనే ఉందని, ముఖ్యంగా తన చెల్లి పెళ్లి చేయడమే తన ప్రధాన లక్ష్యమని సత్య శ్రీ తెలిపింది. అలాగే తనకు ఇండస్ట్రీలో చాలా మందిలో రామ్ పోతినేని అంటే చాలా ఇష్టమని, ఆయన చాలా లవ్లీ బాయ్ అని తెలిపింది. పండగ చేస్కో సినిమాలో ఆయనతో కలిసి పని చేయడం తనకెంతో ఆనందాన్ని ఇచ్చిందని, ఆ సమయంలో ఒక ఫోటో అడగడానికి కూడా చాలా కష్టపడ్డానని సరదాగా గుర్తు చేసుకుంది.

# ఆ బ్లాక్ బస్టర్ సినిమాను అతను తప్ప మరెవరూ చేయలేరు.. ఓపెన్ గా చెప్పిన సుకుమార్



టాలీవుడ్ క్రియేటివ్ డైరెక్టర్ సుకుమార్ ఇప్పుడు పాన్ ఇండియన్ డైరెక్టర్ గా మారారు. వరుసగా సినిమాలు చేస్తూ సక్సెస్ లు అందుకుంటున్నారు. పుష్ప , పుష్ప 2 సినిమాలతో సంచలన విజయాలను అందుకున్నారు సుకుమార్. ఇక ఇప్పుడు సుకుమార్ ఎవరోతో సినిమా చేయనున్నారా అని ఆసక్తి అందరిలో నెలకొంది. ఇదిలా ఉంటే సుకుమార్ ఓ హీరో గురించి చేసిన కామెంట్స్ ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ గా మారింది. ఓ హీరో పై సుకుమార్ ప్రశంసలు కురిపించారు. ఇంతకూ సుకుమార్ చెప్పింది ఎవరి గురించంటే.. సుకుమార్ తెరకెక్కించిన సూపర్ హిట్ సినిమాల్లో రంగస్థలం సినిమా ఒకటి. రామ్ చరణ్ కెరీర్ లో ఈ సినిమా ఓ మైలు రాయిగా నిలిచింది. ఈ సినిమాలో చరణ్ నటనకు అందరూ ఫిదా అయ్యారనే చెప్పాలి. రంగస్థలం సినిమా విడుదలై ఏళ్లయినా, దాని ప్రభావం ఇంకా స్పష్టంగా కనిపిస్తుంది. సుకుమార్ ఓ ఇంటర్వ్యూలో రంగస్థలం సినిమాకు సంబంధించిన అనేక ఆసక్తికరమైన విషయాలను పంచుకున్నారు. రామ్ చరణ్ వంటి మాస్ హీరోకి కేవలం సైకిల్?పై సాధారణ ఎంట్రీ ఇవ్వాలనే నిర్ణయం వెనుక తన ఆలోచనను సుకుమార్ పంచుకున్నారు. అటువంటి ఇంట్రడక్షన్ వల్ల ప్రేక్షకులు నిరాశపడతారనే ఆలోచన తనకు రాలేదని, అది కథలో భాగంగా, హీరో దేనికోసం వెతుకుతున్నాడనే ఆసక్తి పెంచేలా ఉండాలని కోరుకున్నానని సుకుమార్ తెలిపారు. ఈ సినిమా రామ్ చరణ్ తప్పించి వేరే ఎవరూ చేయలేరు అని సుకుమార్ అన్నారు. చాలా మంది దర్శకులు తమ ప్రతి సినిమా గురించి ఇలాంటి వ్యాఖ్యలు చేస్తుంటారని, అయితే తన విషయంలో అది వేరు అని ఆయన అన్నారు. ఒక దర్శకుడికి సినిమా పూర్తయిన తర్వాత కూడా, ఆ పాత్రకు మరెవరూ సరిపోలేరని, ఆ ఆర్టిస్ట్ తన మనసును పూర్తిగా ఆక్రమించేశాడని అనిపిస్తే, అది ఆ నటుడి గొప్ప విజయమని సుకుమార్ అభిప్రాయపడ్డారు. ఈ విధంగా రామ్ చరణ్ తనను పూర్తిగా ఆక్యుపై చేశారని ఆయన పేర్కొన్నారు. జూనియర్ ఎన్టీఆర్, మహేష్ బాబు, తారక్ వంటి ఇతర స్టార్లతో రామ్ చరణ్?ను పోల్చడం సరైనది కాదని ఆయన అన్నారు. వివిధ నటులు వివిధ స్క్రిప్ట్?లు, కథలలో పని చేస్తారని, ఒకరి పనిని మరొకరితో పోల్చుకోవడం కరెక్ట్ కాదని ఆయన స్పష్టం చేశారు. వారంతా అద్భుతమైన నటులని సుకుమార్ అన్నారు.



# అల్లు హీరో ఈసారి గట్టిగా ప్లాన్ చేయాల్సిందే..!

**అల్లు ఫ్యామిలీ హీరో అల్లు శిరీష్ కెరీర్ లో సరైన సక్సెస్ లేక సతమతమవుతున్నాడు.**

అల్లు ఫ్యామిలీ హీరో అల్లు శిరీష్ కెరీర్ లో సరైన సక్సెస్ లేక సతమతమవుతున్నాడు. ఓ పక్క అల్లు అర్జున్ హిట్టు మీద హిట్టు కొట్టడమే కాదు పుష్ప రాజ్ పాత్రతో తెలుగు చలన చిత్ర పరిశ్రమలో మొదటి ఉత్తమ నటుడిగా జాతీయ అవార్డ్ కూడా తీసుకొచ్చాడు. అలాంటి హీరో ఇంట్లో ఉండి కూడా శిరీష్ హీరోగా సక్సెస్ అవ్వలేకపోతున్నాడు. గౌరవం సినిమాతో ఎప్పుడో 2013 లోనే తెరంగేట్రం చేసిన అల్లు శిరీష్ ఎంట్రీ ఇచ్చి పుష్కర కాలం అవుతున్నా కూడా ఇప్పటికీ కెరీర్ స్ట్రాంగ్ చేసుకోలేదు. వెనక అల్లు అరవింద్ లాంటి స్టార్ ప్రొడ్యూసర్ ఉన్నా కూడా శిరీష్ కెరీర్ సక్సెస్ ట్రాక్ ఎక్కకపోవడం విశేషం. రాజా సాబ్ రిలీజ్ డేట్ ఫిక్స్.. అంచనాలు పెంచేసిన మారుతి అల్లు శిరీష్ తన ప్రయత్నాలు తాను చేస్తున్నా కూడా అవేవి ఆడియన్స్ కి ఎక్కట్లేదు. కెరీర్ లో కొత్త జంటతో జస్ట్ ఓకే అనిపించుకున్న శిరీష్, శ్రీరస్తు శుభమస్తు సినిమాతో సక్సెస్ అందుకున్నాడు. ఆ తర్వాత ఒక్క క్షణం, ఏబిసిడి, ఊర్వశివో రాక్షసివో ఇలా చేసిన సినిమాలన్నీ కూడా ఆశించిన ఫలితాన్ని ఇవ్వలేదు. సినిమా సినిమాకు రెండు మూడేళ్లు గ్యాప్ తీసుకుంటున్నా కూడా సక్సెస్ ఫాం లోకి రావట్లేదు అల్లు శిరీష్. చివరగా లాస్ట్ ఇయర్ బడ్డీతో మరోసారి తన లక్ టెస్ట్ చేసుకున్నాడు అల్లు శిరీష్. ఐతే అల్లు శిరీష్ నెక్స్ట్ సినిమా ప్రయత్నాల్లో ఉన్నారని తెలుస్తుంది. ఈసారి ఒక డిఫరెంట్ అటెంప్ట్ తో ఆడియన్స్ అందరినీ తన వైపుకి తిప్పుకునే ప్రయత్నం చేస్తున్నాడట. సినిమా స్క్రిప్ట్ దశలోనే సర్ ప్రైజింగ్ గా ఉందని ఫిల్మ్ నగర్ టాక్. ఐతే ఈ సినిమా దర్శకుడు ఎవరు ఎలాంటి కాంబినేషన్ లో సినిమా వస్తుంది అన్న విషయాలు త్వరలో తెలుస్తాయి. %ూశ్రీంశీ =ముఽ% - తెలుసు కదా... టిల్లు మార్క్ ఎంటర్టైన్మెంట్ పక్కా..! అల్లు ఫ్యామిలీ హీరోగా శిరీష్ తను కూడా స్టార్ మెటీరియల్ అని ప్రూవ్ చేసుకోవాలని దాదాపు 12 ఏళ్లుగా ప్రయత్నాలు చేస్తూనే ఉన్నాడు. ఐతే కరెక్ట్ లైన్ అన్నది దొరక్క ఇన్నాళ్లు ఇబ్బంది పడ్డాడు. ఐతే నెక్స్ట్ సినిమా తన క్యారెక్టరైజేషన్ ఇంకా సినిమా అంతా వేరే లెవెల్ లో ప్లాన్ చేస్తున్నాడట. సో తప్పకుండా ఈ సినిమా సంథింగ్ స్పెషల్ గా ఉండబోతుందని తెలుస్తుంది. మరి అల్లు శిరీష్ నెక్స్ట్ ప్రాజెక్ట్ ఏం అవుతుంది అన్నది చూడాలి.

## వాళ్లు బ్రెయిన్ వాష్ చేయడం

# వల్లే మళ్లీ ఇండస్ట్రీకి వచ్చా



చైల్డ్ ఆర్టిస్ట్ నిత్యా శెట్టి అందరికీ పరిచయస్తురాలే. కోడి రామకృష్ణ తెరకెక్కించిన దేవుళ్లు సినిమాలో బాల నటిగా నటించి ఎంతో మంచి ప్రశంసలు అందుకున్న నిత్యా ఆ తర్వాత లిటిల్ హార్ట్స్, దాగుడు మూతలు దండాకోర్ తో పాటూ పలు సినిమాల్లో నటించింది. 3 జీబఅవ 2025 12:00 చైల్డ్ ఆర్టిస్ట్ నిత్యా శెట్టి అందరికీ పరిచయస్తురాలే. కోడి రామకృష్ణ తెరకెక్కించిన దేవుళ్లు సినిమాలో బాల నటిగా నటించి ఎంతో మంచి ప్రశంసలు అందుకున్న నిత్యా ఆ తర్వాత లిటిల్ హార్ట్స్, దాగుడు మూతలు దండాకోర్ తో పాటూ పలు సినిమాల్లో నటించింది. ఆ తర్వాత హీరోయిన్ గా మారి నువ్వు తోపురా, ఓ పిట్టకథ లాంటి సినిమాలు చేసింది. తెలుగులో పాటూ కోలీవుడ్ లో కూడా నిత్యా సినిమాలు చేసింది. అక్కడ కూడా బాలనటిగా కొన్ని సినిమాలు చేసింది. చిన్నప్పుడు బాలనటిగా పలు సినిమాలు చేసిన నిత్యా ఆ తర్వాత చదువుల కోసం తన యాక్టింగ్ కెరీర్ కు ఫుల్ స్టాప్ పెట్టింది. బాగా చదివి జాబ్ కూడా చేసిందట. ఈ విషయాన్ని స్వయంగా నిత్యా శెట్టి రీసెంట్ గా ఓ ఇంటర్వ్యూలో బయటపెట్టింది. - తెలుసు కదా... టిల్లు మార్క్ ఎంటర్టైన్మెంట్ పక్కా..! తాను చిన్నగా ఉన్నప్పుడు మొదట్లో డాక్టర్ అవాలనుకుందట నిత్యా. కానీ తన చుట్టాల్లో ఒక డాక్టర్ ఉన్నారట. అతను డాక్టర్ అంటే లైఫ్ లాంగ్ చదువుతూనే ఉండాలని చెప్పడంతో దాన్ని వదిలేసి బిటెక్ లో ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ చేశానని చెప్పింది. చదువయ్యాక కూడా తనకు యాక్టర్ అవాలనే ఆసక్తి కానీ, ఆలోచన కానీ లేదని నిత్యా శెట్టి తెలిపింది. అందుకే స్టడీస్ అయిపోయాక ఇన్ఫోసిస్ లో జాబ్ వస్తే మైసూర్ వెళ్లి జాబ్ లో జాయిన్ అయ్యానని, జాబ్ చేస్తూనే ఇస్రో ఎగ్జామ్ కూడా రాసి పాసయ్యానని, ఇస్రోలో ఆఫర్ వస్తే వద్దనుకుని ఇన్ఫోసిస్‌లోనే ఉండిపోయానని, ఇన్ఫోసిస్ లో ఎంప్లాయ్ అవార్డ్స్ కూడా అందుకున్నానని, అక్కడ ఆఫీస్ లో ని కొలీగ్స్ నువ్వు ఒకప్పుడు ఆర్టిస్టువి కదా సినిమాలు చేసుకోవచ్చు కదా అని బ్రెయిన్ వాష్ చేయడంతో జాబ్ కు రిజైన్ చేసి ఇండస్ట్రీకి వచ్చానని చెప్పుకొచ్చింది నిత్యా.

# నన్ను ఆ హీరో పాప అని పిలుస్తాడు.. చాలా మంది వ్యక్తి అతను.. శ్రీదేవి విజయ్ కుమార్ ఆసక్తికర కామెంట్స్



శ్రీదేవి విజయ్ కుమార్.. తెలుగు సినీప్రియులకు పరిచయం అక్కర్లేని హీరోయిన్. ఒకప్పుడు తెలుగులో విపరీతమైన క్రేజ్ ఉన్న హీరోయిన్. ప్రభాస్ హీరోగా పరిచయం అయిన సినిమా ఈశ్వర్. ఇందులో కథానాయికగా శ్రీదేవి విజయ్ కుమార్ కథానాయికగా నటించింది. ఫస్ట్ మూవీతోనే అందం, అభినయంతో ప్రేక్షకులను ఆకట్టుకుంది. ఆ తర్వాత తెలుగులో నిరీక్షణ సినిమాతో మరోసారి సినీప్రియులను మెప్పించింది. కానీ ఈ బ్యూటీకి అంతగా అవకాశాలు రాలేదు. దీంతో తమిళంలో వరుస సినిమాలు చేస్తూ అక్కడే సెటిల్ అయ్యింది. ప్రస్తుతం టీవీ షోలతో మెప్పిస్తుంది ఈ చిన్నది. పలు టీవీ షోల్లో జడ్జ్ గా కనిపిస్తూ ఆకట్టుకుంటుంది. అలాగే ఇటీవల సినిమాల్లోకి రీఎంట్రీ ఇచ్చింది. గతంలో శ్రీదేవి ఓ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ.. ఆసక్తికర కామెంట్స్ చేసింది. ఈ ఇంటర్వ్యూలో ఆమె ప్రభాస్ గురించి ఆసక్తికర విషయాలను పంచుకున్నారు. ప్రభాస్ చాలా మంచి మనిషి, అందరిని ఆప్యాయంగా పలకరిస్తాడు. అందుకే అతన్ని డార్లింగ్ అని పిలుస్తారు అని శ్రీదేవి తెలిపింది. ప్రభాస్ ఇతరులకు వడ్డించడం అంటే చాలా ఇష్టం. ఆయన చిన్నతనం నుంచే ఉన్న లక్షణం, ఆయన కుటుంబ సభ్యులు కూడా ఇతరులు భోజనం తినడం చూసి సంతోషిస్తారని శ్రీదేవి తెలిపారు. ప్రభాస్ తాను ఎక్కువ ఆహారం తీసుకోకపోయినా, అతిథులు సంతృప్తిగా తినేలా చూస్తారని ఆమె తెలిపారు. ఆయన వంటకాల గురించి వివరించే తీరు చాలా ఆసక్తికరంగా ఉంటుందని శ్రీదేవి గుర్తు చేసుకున్నారు. ప్రభాస్ స్వయంగా నాన్?వెజ్ ప్రియుడని, ఆయనతో కలిసి భోజనం చేసిన రోజులు “కిడ్స్” లాగా చాలా సరదాగా గడిచాయని ఆమె చెప్పారు. ప్రభాస్?తో తనకున్న వ్యక్తిగత అనుబంధం గురించి మాట్లాడుతూ.. ప్రభాస్ తనను శ్రీ లేదా పాప అని పిలిచేవారని, శ్రీదేవి అని ఎప్పుడూ పిలవలేదని తెలిపారు. ప్రభాస్ బాహుబలితో ఒక పాన్ ఇండియా స్టార్?గా మారినప్పటికీ, తామింకా ఒకరితో ఒకరు టచ్?లోనే ఉన్నామని శ్రీదేవి అన్నారు. ఆయన ఎదుగుదల పట్ల ఆమె ఎంతో గర్వంగా ఉందని శ్రీదేవి అన్నారు. ఎవరూ ఊహించని స్థాయిలో ఆయన స్టార్?డమ్ సాధించారని, ఇది ఆయన మంచితనానికి దేవుడిచ్చిన ఆశీర్వాదమని ఆమె అన్నారు. ప్రభాస్ ప్రస్థానం ఒక అందమైన ప్రయాణమని, భవిష్యత్తులో ఆయన ఇంకా గొప్ప విజయాలు సాధిస్తారని ఆమె ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రభాస్ సినిమాల ఎంపికపై మాట్లాడుతూ, ఆయన ఇమేజ్?ను మాత్రమే దృష్టిలో పెట్టుకోకుండా, సాహో వంటి విభిన్న పాత్రలను ప్రయత్నించడం చాలా గొప్ప విషయమని శ్రీదేవి ప్రశంసించారు ఈ కామెంట్స్ ఇప్పుడు వైరల్ అవుతున్నాయి.